# త్రిపురవిజయము.

సీ. స్ఫురిత విశ్వంభరా భూతంబు రథము త
ద్రథ మధ్యమునఁ బొల్చు రాతివిల్లు
విల్లు విడ్వకతిర్గు వెలుగుఁ జక్రంబులు
చక్రాద్రి కులపతి చారునారి
నారి బట్టగ బారు నాగరికవు గరి
గరిమీఁద విహరించు ఘనశరంబు
శరము నాభినిఁగన్న శతవృద్ధు సారథి
సారథిమాటలు సైంధవములు
గాఁగ నేఁగి గడకతోఁ బురములు
గెలిచివచ్చి గెలువు గిరిజతోడ
చెలఁగి చెలఁగి చెప్పి చెలువొందు శంభుండు
కాచుఁగాతమునలఁ గరుణతోడ. 1

(సోమయాజి)

సీ. బాణంబునకు నారి పంకింపదని కాని
గరి గన్నమఁడిగి నివ్వెరగు నొందు
బలువు రొక్కటమెట్టి బలువైనదని
యురదంబుసాగ దొక్కఁడగునైన
మృదువదక్రిమశుద్ధి బెనువైనవని కాని
వారులు చూపట్టవే యనువునందు
మిగుల నేర్పరియని మేటి మాటయు కాని
బడుఁడు సారథి యెన్ని చందములను
చక్రియుగ్మంబు పరిపథి జగుసుటరిది
విల్లు పెనువున మోపెట్ట పీఁగుబలమా
లనక త్రిపురంబు లొక కోల నవనిగూల్చు
నీశ చెల్లినయదికాద నీలకంఠ. 2

(ఎఱ్ఱాప్రగడ)

సీ. పైపాపె చుట్టక సొబగుగా బట్టక
చక్కగా దివ్వెలౌ చక్రములును
లాయాన కట్టక లలిమేత పెట్టక
వర్ణహీనంబయిన వారువములు
తెవస పెట్టక జీవితము కాసు ముట్టక
సత్యసంపద చూపు సారథియును
కడచీల పట్టక ఘనముగా పెట్టక
గంభీరసంపద గలుగు నిరుసు
గలిగి తనరారు నరదంబు గడఁక నెక్కి
త్రిపురవిజయంబు జేకొన్న దేవదేవు
డిందుశేఖరుఁ డానంద మొందియుండు
మనల గరుణావిధేయుఁడై మనుచుగాత.

(రంగనాథుఁడు)

సీ. తొలికల్కి మునికోలఁ దోఁచు వారువములు
వారువములఁ గన్న సారథియును
సారథిఁ గన్న యస్త్రము శస్త్రమును మోఁచు
గరి గరితోడ దొడరెడు నారి
నారిమీఁదటి తేరు తేరిమీఁదటి విల్లు
నావిల్లుపై బంటు లరుగు పథము
మెఱుఁగుఁ జిప్పలజోడు మొయిజోడుపై గతుల్
గతులపై విజ్జోడు కండ్లు గండ్ల
సరి వెలుఁగుచున్న మూలికయు సంఘటించి
విషమ లక్ష్యముల్ సమదృష్టి గురుగ నేసి
జయము చేకొన్న విలుకాఁడు చక్రవర్తి
కరుణ దళుకొత్త మనలను గాచుఁగాత. 4

(భాస్కరుఁడు.)

సీ. సారథి శతధృతి చక్రంబు లొనగూడి
జరగవు రథమున సంఘటించి
యుతకంబు చోకున కోర్వని యురదంబు
చేతికి బిరుసైన జాతివిల్లు
గటితాకు కోర్వక గడగడ వడకుచు
మువ్వంక వోయెసి దివ్యనారి
మేను నీరునుతేక మొదలాడనోవక
వర్ణహీనంబైన వారువములు
నిట్టి సాధనములు నీకు నెట్టులోదవె
త్రిపురములనెట్లు గెలిచితి దేవదేవ
యనుచు నస్త్రజాతచలు లాడనలరు శివుఁడు 5
చిత్తమిగుళ్ళొత్త జనుల రక్షించుగాత.

(చిమ్మపూడి అమరేశ్వరుఁడు.)

సీ. తలకమ్మి కొండయు విలుకమ్మి కొండయుఁ
గడయును నడుమగాఁ గలుగుతేరు
సరసిజముకుళంబు సద్యోక్త సకలంబు
మాతయు నాలియు మాతలియును
మిన్నులఁ బనువాఁడు కన్నులవినువాఁడు
నంక పర్యంకంబులైన శరము
చల్లని పవనంబు నెల్లయిన భువనంబు
మేఁపును మోఁపుగా మెఱుఁగు నారి
వాఁడి కోర్పువిల్లు వేదాల గుఱ్ఱాలు
పగలు రేయునుఁ దిరుగు బండి కండ్లు
గలుఁగఁ బురజయంబుఁ గైకొన్న నినుఁగొల్తు
చిరశుభాంక సోమశేఖరాంక. 6

(పాలకురికి సోమయ్య)

సీ. తివిరి దాశికి నెక్క తిరుగు చక్రంబులు
మెట్టులఁ బదిలమయి మెఱయ నేరు
బహుముఖంబులనేర్పు పచరించు సారథి
వ్రాసి చూపగరాని వాగువమును
గట్టిదై వీఁక నక్కజకీర్తి విలుకొమ్ము
శ్రుతిహితంబుగ మ్రోఁత చూపు నారి
విజయానుకూలంబు విలసిల్లు బాణంబు
పరిలేని కోటు లసంఖ్యాకములును
పనకు నబ్బుటయును బురత్రయము నాఁగ
పృథులవిఖ్యాతిఁ గైకొన్న రథికవరుఁడు
జయమునుఁ దేజంబు భూతియుఁ బ్రియమెలర్ప
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత. 7

(కామసోల్ని అన్నమరాజు.)

సీ. వరఘోటకములు సూతు వదనంబునని చూచు
సూతుండు కార్ముక స్ఫురణ సూచు
కార్ముకము రదంబు గదియుంగ ననిచూచు
రదంబు బాణంబు నందఁ జూచు
బాణంబు గరిబట్టియాడఁగఁ జూచు
గరి మార్గ్యచిత్రంబు గలఁపఁ జూచు
మార్గ్య చక్రంబుల మాయింతునని చూచు
చక్రముల్ భటకోటి జయము చూచు
గాన యేమి సెప్పఁగా నిట్టిగతి చోద్య
వేద్య మోదమయిన విసఁగఁ గలదె
త్రిపురవిజయధామ ధీరతాగుణభీమ
రథికసార్వభౌమ రాజమౌళి. 8

(పేరమరాజు జక్కన.)

సీ. కాంచనాచల హేమకోదండంబు విలసిత
శింజినీఫణాంబుగ నెక్కువెట్టి
హరినీలమణికాంతి యొగుదనమ్ము శరధి పొం
దెడలించి వలచేత నేర్చిపట్టి
స్వరముల సవరించు గరువంబు గుణా
ధార ఘాతంబగు తీరఁ బూన్చి
నలుదిక్కులను జూడ్కు లొలయుంగ సకలంబుఁ
గనుదాని సారథిగా నొనర్చి
కడఁగి రథచక్రములు తన కన్నులట్ల
యేచు చకయేఁగి త్రిపురంబు లేర్చు సకల
లోకములు నెమ్మిఁ బ్రోచు పినాకపాణి
మనలఁ గరుణాబ్ధిమాఁడై మనుచుఁగాత 9

(పూరన)

సీ. జడిగట్టుఁ బడగలు పడగల మీఁదిచోఁ
గదలెడి కండ్లును గండ్ల నడవు
నూత్రించు జోడును జోడుపై జరియించు
బట్లును బంట్లకుఁ బోయరాని
ధనువును ధనువుతోఁ దగిలిన యారదంబు
నరదంబు క్రిందికి నరుగు నారి
నారి నిద్రించు బాణము బాణమొదవించు
సూతుఁగను సుగ్రసంజాతవాగులు
గాఁగ నద్భుతార్థకళపదార్థావళి
యుల్లసిల్ల నొప్పుచున్నదివుడు
త్రిపురహరణాకరంధృధదత్తవీరము
నోరథంబు దేవ నీరథంబు. 10

(విశ్వనాథుని కొమ్మయ్య.)

క. కదలదు తేరు గుఱ్ఱములు గట్టవు శౌర్యము నూతఁజెంటియుం
మొదుసలి చక్రముల్ సరసమా యవి కిల్లు బకల్లు నారియున్ ?
గుదిగొను నమ్ము శార్ఙ్గమున కంబనుపడ్డది గాన వింతపైఁ
పాదవఁ బురత్రయంబు నెటులోర్చితివో త్రిపురాంతకేశ్వరా. 11

(జైతరాజు ముమ్మడి విష్ణుకథానిదానము.)

# అర్ధనారీశ్వరము.

ఉ. పాముసు హారము న్నెలదొఁ బాపట సేసయు నేలు మల్లికా
దామము తోలు దువ్వలువు దట్టపుభూతియుఁ జందనంబు పై
పాముఁ జాలనందముగ సన్నిధిసేసినఁ జూడఁ గంటినే
నామదిలోఁ గుమారగిరినాథుని శైలసుతాధినాథునిన్. 1

(రావిపాటి త్రిపురాంతకుఁడు.)

సీ. తల్లిదండ్రులతోడి తగు లొల్లకుండియుఁ
దల్లి తండ్రుల తోడి తగులు వలచి
కందర్పు మీఁది యుత్కంటికంబు సెల్లియుఁ
గందర్పు మీఁది యుత్కంటిక మొదవి
సంసార కేలీప్రసక్తి వోఁదట్టియు
సంసార కేలీప్రసక్తి గలిగి
సగుణవిశేషయోజన మొల్లటించియు
సగుణ విశేషయోజనము మరఁగి
నగము పురుషుండు కంజాక్షి నగముగాగ
నర్ధనారీశ్వరాకృతి ననువు పఱిచి
మారుఁడు లింగమధ్యంబు నందునుండి
హరివిరించుల కంతఁ బ్రత్యక్షమయ్యె. 2

(వీరమాహేశ్వరము - నిశ్శంకుని కొమ్మన.)

సీ. కెంజాయ జడముడి కేశపాశంబును
బాలచంద్రుఁడును బూవుదండ
యురగకుండలమునుఁ దరళతాటంకంబు
వనజాప్తుఁడగు కన్ను వాలుగన్ను
మదు (పఁబుగ) లపేరు ముత్యాలహారంబుఁ
గడుఁ గొంచెమగు జన్ను ఘనకుచంబుఁ
బులితోలుదుప్పటి వెలిపట్టుచీరయుఁ
బాదపెండెంబునుఁ బసిఁడియందె
మృదువుఁ దెలుపును నగుభూతి మృగమదంబు
వింతయొప్పెన కుడివంక నెడమవంక
నిమ్మహాదైవమున కని యిచ్చమెచ్చి
యర్ధనారీశ్వరునిఁ గొల్చి రఖిలజనులు.
(పెదపాటి సోమయ – కేదారఖండము.)

## శివస్తుతి

సీ. కల్హారమకరంద కలితమందాకినీ
లహరీపరీతకోలాహలంబు
బాలేందుచంద్రికా పరభాగశోభాప
భాగసంభావితారగ్వధంబు
సేవాసమాసన్న సిద్ధసీమంతినీ
తాలవృంతోత్తాలతాండవంబు
శాక్యాయనీదత్తకర్ణావతంసక
ర్పూరఖండామోదపూరితంబు
మారుతంబు నా ముందట మలసియాడఁ
గలుగునో కో యొకనాఁడని కన్నులార
శివునిఁ జూచెడి పుణ్యంబు చింతసేయ
మొదలివేలుపుఁ బొడఁగంటి మ్రొక్కఁగంటి
(సోముని హరివంశము—2-178).

సీ. గరళకూటవినీలకంఠాయ శంభవే
మదనాంతకాయ నమోన్నమః శివాయ
కాద్రవేయాధిప గ్రైవేయభూషాయ
మధుజిత్సఖాయ నమోన్నమః శివాయ
కుంభినీధరసుతాకుచకుంభపరిరంభ
మహాలోలుపాయ నమోన్నమః శివాయ
వేదాదినిశ్శేషవిద్యావధూవాళి
మణికలాపాయ నమోన్నమః శివాయ
గంధదంతావళ జలంధరాంధకాది
విబుధపరిపంథి వాహినీనిబిడగర్వ
బంధ ఘోరాంధకారసంభారకిరణ
మాలినే శాశ్వతాయ నమోన్నమః శివాయ

(శ్రీనాథుని భీమఖండము 8-211)

ఉ. వాలినభక్తి మ్రొక్కెద నవారితతాండవకేళికిన్ దయా
శాలికి శూలికిన్ శిఖరిజాముఖపద్మమయూఖమాలికిన్
బాలశశాంకమౌళికిఁ గపాలికి మన్మథగర్వపర్వతో
న్మూలికి నారదాదిమునిముఖ్యమనస్సరసీరుహాళికిన్

(బమ్మెర పోతరాజు-భాగవతము)

సీ. పాతాళకుహరంబు పరగు సొమ్ములపెట్టె
వెలుకుగుబ్బలి పెద్దకొలువుమేడ
కలశపాథోరాశి కర మొప్పు వంటిల్లు
మలగి పారెడి నీరు మ... ... ... ... ...
శరధికూఁతురు గుబ్బచనుదోయి కవదాన
విద్దుఁ దాపసునెమ్మి వింటిబద్ద

చెన్నొందు దితికుక్షి చీరలడించిగం
  బింట గట్టని కొండ యెక్కిరింత
……… రాకారమైన యూశాళ మెల్లఁ
  బూవుఁ జందిరిక వలువ నెమ్మోముదమ్మ
లక్ష్యశాలలునై నీకు నమరఁగాదె
  వర్ణి తానూన చిద్భావ వామదేవ

లయగ్రాహి :

సింధుర నిశాటమద సింధుఘట జన్మ సుర
  సింధు కనకాంబురుహ గంధవిచరత్సు
వృంధయుతవితత్యసిత బంధుర జటాపటల
  బంధ విలసత్కుముద బంధు (బ్రిమదాన)
(మన్మంధ) లలితాంగు నను సంధిత జగత్కళలుఁ
  గంధర విసీలతర కంధరుని(దార)
స్కంధ వృష వాహనఁగ బంధమథనప్రియు జ
లంధరహరుం గొలి(చెదఁడంధకవిరోధిన్)
(పోతరాజు భైరవుని శ్రీరంగ మాహాత్మ్యము)

సీ. ఎనిమిది రూపంబు లేకమై కనుపట్టి
  దీపించు నెవ్వాని దివ్యమూర్తి
గణుతింపఁదగు దేవగణముల యాఁకలి
  వెసదీర్చు నెవ్వాని నొసలి కన్ను
రాజసంబున జొరరాని చోటులు చొచ్చ
  వడిమీయు నెవ్వాని వాహనంబు
నాణెమై యిరువది నాల్గుపీఠములందు
  రాణించు నెవ్వాని రాణివాస

మనఁగనుంగొనఁ బాయరానట్టి మోహ
మిచ్చు నొదవించు నెవ్వాని యిల్లువిల్లు
చెరయు నెవ్వాని కులుకులు చేసియగుచు
నెందు నెవ్వాని సేవింతు రెల్లసురలు

(నిశ్శంక కొమ్మయ.)

సీ. దీపించు నేవేల్పు దివ్యాలకంబులఁ
  గాళీకుచాంగరాగంబు భూతి
కొమరొందు నేవేల్పు గురుజటాభరసీమ
  నమృతాంశుఖండంబు నభ్రగంగ
కడుమించు నేవేల్పు గాత్రవల్లిక చుట్టు
  వ్యాఘ్రచర్మము వారణాజినంబు
కరమొప్ప నేవేల్పు కంఠపీఠంబున
  భుజగేంద్రహారంబు పుసుకపేరు
నట్టివేలుపు శంకరుండాదిమూర్తి
వేదవేదాంతవేద్యుండు విశ్వభర్త
వికసితోజ్జ్వలవదనారవిందుఁడగుచు
రుచి (కరీతిఁ) జేరొలగంబున్న యంత

(శ్రీ గిరన్న—శ్రీరంగమాహాత్మ్యము).

సీ. కొఁదలం జదలేటి కెఁదరంగంబులు
  బాలచంద్రుని యుయ్యాల (లూఁచఁ)
దొడవుల తలఁ జెన్నడరు మానికముల
  చాయ దిక్కుల నెఱనంజ వలుపఁ
దొరంపుచేనికతోలి యుత్తరికప్పు
  కుత్తుక కలితోడఁ బొత్తుసేయ
బూడిద పూతల బూదర పరచిన
  పునుకలపే రురంబునఁ బలిర్ప

మూఁడు లోకంబులును గావ మొనసినట్లు
చేత ముమ్మొన కైదువు (చెన్ను మీఱ)
వేల్పుఁబడుపుచూడ్కికిఁ గడుపుదవవేడ్క
సేసె మూర్కొంటియున్న యాబడుపుపెంపు

(ప్ర)బంధపరమేశ్వరుని హరివంశము ఉత్తర-౬-౩౮

సీ. తమ్ముల బెదరించుఁ దళుకువెన్నెలసోఁగ
కన్ను గేదగిఱేకు గారవింపఁ
బదినాలు పడగలఁ బఱపైన పడగంబు
సవడి ముత్యపుబన్నసరముఁగా నొప్ప
మిసమిసమనమించు భసితాంగరాగంబు
పరఁగుజందనచర్చఁ బోధవింప
మెఱయు మువ్వన్నె లమరువృత్తిముకొంగు
చెఱఁగులునునుబట్టుచేలఁ బెనుప
మించి తలమీఁద నురువుపై మేఁకట్టి
యాడుబోడుగ నుమతోడఁ గూడి జగము
లెల్ల రక్షించు నిను భజియింతు మ్రొక్కి
భయదదురితలతాదాత్ర ఫాలనేత్ర

(పోతరాజు పిల్లయ్య—త్రిపుర విజయము).

శివతాండవము :

ఉ. కరధక్కారవ వాద్యమి పావన గంగాతుంగరంగత్తరం
గరవత్‌స్ఫుటతాళసమ్మిళిత తక్కాజాతఝంజస్ఫుర
ద్వరవుమ్వంధయమందరధ్వనులు గీతంబొప్పఁ దార్యత్రికం
బిరవైయుండఁగ నీవు తాండవమునం దేపారు సర్వేశ్వరా.

(జైతరాజు ముమ్మయ – విష్ణుకథానిధానము)

ఉ. అడఁగ గంబడల్ వ్రాఁకి యాడఁగ జాహ్నవి దిక్కులెల్ల వ
ల్లాడఁగ భూతధాత్రి యసియాడఁగ నాగము నాగసంబు నా
టాడఁగ భుజగంబుఁగొనియాడఁగ నిచ్చలు నీవు తాండవం
బాడఁగ గౌరి విస్మరసమాడఁగఁ జేయవటే మహానటా.

శా. ఆడెం దాండవ మూర్ఛటిన్ పటుహాలీలాటోప విస్ఫూర్తి సం
క్రీడాడంబర ముల్లసిల్ల గరళగ్రీవుండు జూటాటవీ
క్రోడాఘాటక రోటికోటరకుటీకోటీలుఠద్భిందు వీ
చీడోలావటలీపరిస్ఫుటతరస్ఫీతధ్వనిప్రౌఢిమన్.

(శ్రీనాథుని భీమఖండము - 4-148.)

సీ. కపిలజటాజూట గంగాసముత్తుంగ
        వీచీఘటలు మిన్ను వీఁకదాఁకఁ
బ్రబల హాహోర్గళ పరికంపిత స్ఫార
        ఘణఘణ ధ్వనిని దిశల్ పిక్కటిల్ల
జ్వాలాకరాళ భీషణ శారదస్థూల
        శూల యుద్ధప్రథల్ మార్మ్రోఁగ బొదువఁ
బ్రకట బంధుర దీర్ఘ పటువజ్ర నిష్ఠుర
        పదఘట్టనము లుర్వి యదలనొదవ
విమల శార్దూల చర్మాంచలములు దూల
మహిత మండన ఫణిఫణామణులు గ్రాల
ననఘ రౌద్ర రసావేశ మావహింప
నారభటి భూరి తాండవం బాచరించు.

(పోతరాజువీరయ - త్రిపురవిజయము.)

# అంబికాస్తుతి

చం. చులుకనఁ జాపమొందిగుచుచోఁ గటకాముఖపాణియైతఁ జె
ల్లొలయు నఖాంశుసంగడిసి యొప్పెడు గెంజిగురాకు గుత్తిచే
వలపడి కర్ణపూరమున వంటినతుమ్మెదవోని పార్వతీ
బలవకటాక్షవృష్టి సుఫలంబ జరితార్థులఁజేయుఁ గావుతన్.
(రాచకొలను అన్నమరాజు - అమరుకము.)

ఉ. కూడెడు వెండ్రుకల్ విప్పిపద కూర్కటఁ బోవఁగజోడు వైవపుల్
(జాడగ) దోఁచెఁ గొమ్మొత్తికచన్నులమించు దలిర్పసిగ్గునం
జూడఁగ నేరము తెల్లఁ జాపుచునీనహిమాద్రియింట నీ
వాడుట శూలికిన్ మనము వాడుటగాదె తలంపనంబికా.
(త్రిపురాంతకుఁడు - అంబికాశతకము)

సీ. ప్రణవపీఠిక నెక్కి భాసిల్లు నేదేవి
యామ్నాయహేమహర్మ్యాగ్ర వీథిఁ
జరియించు నేదేవి సహజారుణజ్యోతి
రానందమూర్తియై బ్రహ్మనాడి
నేదేవి తవణిల్లు నిచ్ఛాక్రియాజ్ఞాన
శక్తిభేదమున విశ్వంబునిండి
తోడునీడయుఁబోలెఁ దులకించు నేదేవి
మెల్లకాలంబు విశ్వేశుఁగూడి
యట్టిదేవి జగన్మాత యఖిలవంద్య
నిఖిల విద్యాధికేశ్వరి నిత్యమహిమ
నొక తెయును శ్రీగిరీశుని కేవ నుల్లసిల్లు
నలఘుకల్యాణశుభగాత్రి యద్రిపుత్రి.
(నిశ్శంకుని కొమ్మయ - వీరమాహేశ్వరము.)

ఉ. ఆదిమశక్తి యాతరుణి యాద్యకుటుంబిని యాకుమారి మ
త్తైదువ యాతలోదరి చిదాత్మిక యాసతి విశ్వమాత యా
మైదలి సర్వలోక గృహభామిని యా చపలాక్షియుంచు బ్ర
హ్మాదులువచ్చి నిచ్చలు హిమాద్రికి నిన్నుతియింతురంబికా.

సీ. శారదకర్పూర నీహారంగా భాసింపఁ
గవితాసమృద్ధి ప్రఖ్యాతి నొసఁగు
యావకారుణదేహయష్టిఁగాఁ జింతింప
మదకుంభినీయానమందిరంబు గొలుపు
నీలజీమూతసన్నిభఁ గాఁ విలోకింప
సకలమాయాప్రపంచము నడంచుఁ
కనకచంపకదామ గాంగా శీలింప
నంహస్సమూహంబు సంహరించు
శంభుదేవి విశాలాక్షి సదయచిత్త
యోగిజనసేవ్య యోగమయోపశాంత
శ్రీకరకటాక్షలేశ రక్షితనిలింప
మజ్జగంబును మోఁపించు మాలదుంప.

(పిల్లలమఱ్ఱి వీరయ్య - పురుషార్థసుధానిధి.)

ఉ. నందుని కూర్మిసంగడసి యంతఁగ యాశోదకృశోదరంబు నిం
దంద నావహించి ప్రకటంబుగ విష్ణునితోడఁబుట్టువై
సుందరి గోకులైకనవశోభనయై జనియించి తా జగ
ద్వందితయొప్ప సత్యాసురదారణి నాదిమశక్తిఁగాల్పెదన్.

తే. గీ. తనువులందెల్ల నెలసి చేతనయనంగఁ
బ్రజ్ఞయన మాయయనఁగ బూరణి యనంగఁ
బరయనఁగ శాంతియన నొప్పు వారపురంధ్రిఁ
బరమభద్రదాయినిఁ బ్రస్తుతింతు.

సీ, చంద్రబింబానన చారునేత్రత్రయా
శోభిని సురముని స్తుత్యచరితఁ
గాళిఁగాత్యాయనిఁ గంసధ్వంసకారిణి
సహిత భయంకర నభయదాత్రి
బ్రహ్మవాదినిఁ గామపాలిని సిద్ధ సా
దామిని రేవతీతరుణి నచల
భోగ ప్రదాయిని యోగిని గంధర్వి
లక్ష్మి సరస్వతి లజ్జ కీర్తి

సకలతిథులం జతుర్దశి షష్టిఁ బౌర్ణ
మాసిఁ బంచమి మహానీయమహిమ సంభ
ధృవఁ దపస్విని సావిత్రి దృష్టిశాంతి
దేవమాత భక్తిప్రియఁ దలఁతు భక్తి.

అష్టాదశయోగపీఠశక్తులకు—

సీ. లక్ష్మికొల్లాపురి లంక శాంకరి విశా
లాక్షి కాశికను వింధ్యమున దుర్గఁ
గన్యకన్యాకుబ్జఁ గామరూపంబునఁ
గామాక్షి కాంచిని గామకోటి
మండలియుండ్రక మాణిక్య దత్తవా
టమున నార్యావర్తకమునఁ ద్రిపుర
జ్వాలాధరంబున జ్వాల హైమచ్ఛత్ర
పురిమహాయోగ శ్రీగిరిని భ్రమర
విరజవిరజామంత్ర్యతిపీఠ సింహ
శమున నరసింహికను గాశ్మీరమునవాణి
యుజ్జయిని మహాంకాళిని యున్నతముగఁ
జూచువారలు జమపురిఁజూడరెందు.

వినాయకునకు—

ఉ. అల్లన తొండమెత్తి శివునౌదల యేటిజలంబుపుచ్చి సం
ఫుల్లతఁ బాదపీఠకము పొంతనయున్న సహస్రనేత్రుపై
జల్లి శివార్చనాకమలసంహతిఁ బ్రోక్షణసేయునట్లు తో
ఛిల్లు గజాననుండు మదభీప్సితసిద్ధికి దుండము గావుతన్.

(విజయసేనము)

శా. గీర్వాణాచలసాను వాత్సరవన క్రీడావాతంబైనవ
ద్యూర్వీరంధ్రమునం దనంతఫణరత్నోద్యత్ప్రభల్ పర్వి ద్ర

శ్వర్యంబై పొడగట్టి పేర్చిన మదిం గంటంబ యుండుం గన
ద్గర్వోన్మీలితనేత్రుఁడై మొఱయు వేదండాననుం గొల్చెదన్.

శా. శేశేయంచు భజింతు నిష్టఫలసంసిద్ధుల్ మదింగోరి ని
ర్వ్యాజప్రౌఢి గృపావలంబుని గటప్రస్యందిదానాంబునిం
బూజాతత్పరదేవదానవకటంబున్ బాలకేలీకలా
రాజత్కౌతుకరంజితోరగపతిప్రాలంబు హేరంబునిన్.

(శ్రీనాథుని నైషధము)

శా. విఘ్నధ్వాంతనిరాసవాసరపతిన్ వేతండరాజాననున్
విఘ్నాధీశ్వరునిం గపోలఫలకావిర్భూతదానచ్ఛటా
సిఘ్నాళి న్నిరుపాధికాధికకృపానిత్యోదయోపఘ్నుఁ గ్రాం
చఘ్నాజ్యేష్ఠు భజింతుఁ గావ్యరచనాచాతుర్యసంసిద్ధికై.

(భావనపెమ్మనంగారి అనిరుద్ధచరిత్రము)

ఉ. తొండము నేకదంతమును దోరపుబొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లనిచూపును మందయానమున్
గొండొక గుజ్జురూపమునఁ గోరినవిద్యలకెల్ల నొజ్జయై
యుండెడు పార్వతీతనయు నోలి గణాధిపుఁ బ్రస్తుతించెదన్.

శా. క్రీడాలోలత దంతకోరకశిఖం గీలించి భూచక్రముం
గ్రోడగ్రామణి మించియెత్తి ఫణిలక్షుద్రాసమోదంబునం
జూడాభోగము లెత్తిచూడఁగ దిశాశుండాలరాణ్మండలిన్
వ్రీడంబొందఁగఁజేయు దంతిముఖు నిర్విఘ్నార్థమై కొల్చెదన్.

(శాకమాని గంగాధరుని బాలభారతము)

ఉ. అదర మొప్ప మ్రొక్కెదను నద్రిసుతాహృదయానురాగసం
పాదికి దోషభేదికిఁ బ్రపన్నవినోదికి విఘ్నవల్లికా
చ్ఛేదికి మంజువాదికి నశేషజగజ్జననందవేదికిన్
మోదకఖాదికిన్ సమదమూషకసాదికి సుప్రసాదికిన్.

(బమ్మెర పోతరాజు - భాగవతము)

ఉ. అంకముఁజేరి శైలతనయాస్తనదుగ్ధములానువేళ బా
ల్యాంకవిచేష్టఁ దొండమున నవ్వలిచన్గబళింపఁ బోయి యా
వంకఁగుచంబుగాన కహివల్లభహారము గాంచి వే మృణా
ళాంకురశంక నంటెడు గజాస్యుని గొల్తు నభీష్టసిద్ధికిన్.

(అల్లసాని పెద్దయ్య - మనుచరిత్రము)

కుమారస్వామికి—

చం. చనవున రెండువక్త్రములు చన్నులపాల్గుడువంగనొక్కమో
ము నగంగ నొక్కయాననము ముద్దునటింపగ నొక్కయాస్యము
న్గనఁగ నిదేమి వల్కుదని యాలపనంబునఁ జెక్కిలించు న
బ్బున నగు షణ్ముఖుండెలమిఁ బొంది త్రిశక్తులఁ జూచు నీవ్రతన్.

(విక్రమసేనము)

చం. తమకముతోడఁ దల్లియును దండ్రియు నొక్కట ముద్దువేడ సం
భ్రమమున వచ్చి తల్లిముఖపద్మము తండ్రిమొగంబులైదువే
గమ తనయాఱుమోములను గైకొని ముద్దిడు మేటివేలుపుం
గొమరుఁడు నాదువాణికి నకుంఠిత శబ్దములిచ్చుఁ గావుతన్.

(విష్ణుకథానిధానము)

సీ. తల్లిదండ్రుల పొందుతప్పి యొండొక నార్యు
రువిదలపోదువ నొదగినతఁడు
కడువడిఁ బలుగొండ గాఁడిపారిన మేటి
ఘనసాయకము గేలఁగ్రాలునతఁడు
కమియాడగాఁ జాపకవణంబు దినియాడు
రెక్కలతురగంబు నెక్కినతఁడు
భోగిపాన్పున నిద్రభోగించు దేవునిం
దరిమిన రక్కసు నరిచినతఁడు

నవసి హోమములఁ జతురత సమకొనంగ
జోడుమాటలు నరిపడ నాడు నతఁడు
దంతిముఖు గూర్చి తమ్ముఁడై తనరు నతఁడు
కదలి జలములనడపింపఁ గాంచనైరి.

(వీరయ్య - త్రిపురవిజయము)

భైరవునికి—

మ. ప్రళయకాలంబున సింధుసాగరరసాస్వాదాతిరేకంబునన్
నయనాబ్జంబులు ఘూర్ణితంబుగను సంధ్యాకాళరాత్రికర
ద్వయతాళానుగతిప్రమోదమున మత్తల్లీల నానృత్తముల్
ప్రియమొప్పారఁగఁ జేయు భైరవుఁడు గల్పించు సమ్మహైశ్వర్యముల్.

ఉ. వ్యాలవిభూషణాళియు దిగంబరమున్ గదయుం ద్రిశూలమున్
వేత్రలతాగ్రజెకల్ గగనవీథికిఁ జాఁగిన యుగ్రరూపు నా
ఖేలచతుర్భుజంబులు నక్షత్రరాసియుఁ జంద్రఖండమున్
ఫాలవిలోచనంబుగల భైరవుగాంచె విభూతి మంతటన్.

(పోతరాజు - భేతాళపంచవింశతి)

వీరభద్రునికి—

సీ. ఎవ్వఁడు జాబిలి క్రొవ్వాడినఖములఁ
జదివె ఛాయాదేవి చిగురుముక్కు—
కనకమేఖల గుచ్చికట్టె నెవ్వఁడు లీల
బిరుదునైఁ బూషాఖ్యు బెలుగు లందు
కొనర కెవ్వఁడు పదాంగుష్ఠ భాగంబున
సురరాజుపొట్ట గుజ్జురుకనూర
తరిగె నెవ్వఁడు ఖడ్గధారాంచలంబున
నగ్ని నాలుక లేదు నంటపరిమి

మొరదిసె నాకము ముప్పదిమూడుకోట్లు
వేలుపులుఁ బారఁబార వెన్నంట దగిలి
పట్టి శ్రీవీరభద్రుఁ డీయద్రిమీఁద
భద్రకాళియుఁ దానుండుఁ బత్నిసయుత

(శ్రీనాథుని కాశీఖండము)

సీ. ఫాలి కన్నుఁగ్రేఁగొంపుఁ జూపినరౌద్రంబు
పౌకల ముండరిదెసఁ బొడమినతని
భువనభయంకరమూర్తి దెంపెసలార
శరభావతారకం బరగినతని
జన్నంపు సిరికొన పాగజూచిన కాకఁ
జేకొని తలవంపు జేసినతనిఁ
దళతళమని మించు దుళగించు గ్రైదువుల్
కరముల బదినాటఁ గలిగినతని
సురలు నసురలుఁ బలుమరుఁ జూచి బెదర
బిరుద కెండెంబు డాకాలఁ బెట్టినతని
భద్రకాళి మహాశక్తిఁ బరమభక్తిఁ
బాయకుండెడు శ్రీవీరభద్రుఁ దలఁతు.

(పోతరాజువీరయ - త్రిపుర విజయము)

భృంగీశ్వరునికి: —

శా. తూమ తూము... విన్నకట పక్రటవక్షఃపీఠముం బాండుర
తామ్రశ్రావయవంబులైన వికటాకారంబులో నవ్రులై
చాముండాకరతాళకల్పితలయప్రస్థానంబుగా నాబ్యుతత్
ప్రేమమాత్రంబుగఁ జేరణీవిధమున నృత్యించె నమ్మహాభృంగియున్.

(అనిరుద్ధచరిత్రము)

తే. గీ. కన్నుగవ కాటుకయుఁ బోడికచ్చడంబు
భూతి రుద్రాక్షమాల శ్రీపుండ్రకములు
ధవళదంతవాటి కాష్ఠాపుటములు
సంగవిశ్రుతియు సజ్జాతి భృంగిరిటికి.

తే.గీ. గజ్జపరిఁ ద్రొక్కి-జూపెఁ బాగడవిధంబు
గీతముల పాడఁజేసె సంకీర్తనంబు
పాడె మూదాదిగీతప్రబంధవితతి
భృంగి పంచాంగకంబైన పేరణమున.

నందికేశ్వరునికి:—

మహాస్రగ్ధర. తనిరాబ్రహ్మాచ్యుతాద్యుష్ణవకవకలతాగ్రంథిసంబంధిజూటా
వనిఖేలద్బాలచంద్ర ప్రయుముపచయత్కృద్వర్ణప్రభాసం
అనిభాస్వద్బాలభాగస్థలసితభరితస్థానక శ్రీసమగ్రా
ననవద్మం బుణ్యతద్మ స్ఫురణనతవిపన్నాశు నా నందికేశున్.
(వీరమాహేశ్వరాచార సంగ్రహము)

సీ. తుహినధాత్రీధరోత్తుంగగాత్రస్ఫూర్తిఁ
బరిపూర్ణచంద్రికాప్రభలు మాయ
కఠినబంధురతరస్కంధఘంటాధ్వని
నెదిగి దిశావలు లెదురుబ్రోయ
పవిచండనిష్ఠుర పటుపాదఖురహతిఁ
బరి వైరియై మహీభాగ మగల
వరభోగభోగీంద్రవాలవాతోద్ధతిఁ
జెదరి ధారాధరశ్రేణు లవియ
వర్ణితాయతశృంగతీవ్రక్షతములఁ
జెల్లుకొని బద్మజాండంబు చిల్లులోలయఁ
బండగతివచ్చు గైలాసశైలమనఁగ
నెసగు పడివాగితో వృషభేంద్రు డమరె.

సీ. పాటించు నెయ్యది బహుళ నిర్మలధర్మ
    గంభీరమగు మూర్తిగౌరవంబు
కావించు నెయ్యది కాంతిమై దిశలకు
    వాడని చంద్రికావైభవంబు
గర్జించు నెయ్యది ఘనులు ఘనిల్లన
    ఘోరమై కేయుల గుండె లవల
మెచ్చించు నెయ్యది మీన కేతనవైరి
    వాహ్యాళి కావల్గువల్గనముల
నది రక్షణంబున నవ్విభునగ్రవీథి
నిర్భరారూఢినొప్పఁ బ్రాదుర్భవించెఁ
బృథులపద పాతనిర్ఘాతభీతవన్య
గేశ్వరంబైన శ్రీవృషభేశ్వరంబు.

సీ. గురుగోత్రతటములఁ గోరాడ ననుమొక్క
    వోయిన వలిగొమ్ము ద్రోయి మెఱయ
ఘనమేఘతలములు గాల్ద్రివ్వ ద్రొక్కెముం
    గులపసమూనిన గొరిసెలొప్ప
భూరిదిగ్భిత్తులతో రాచికొన నన్న
    గఱుకెక్కు కప్పారు కంఠ మొప్ప
నలఘు వాయుస్కంధములు దాఁకి కారలు
    దొరుగ నాడెడు నిడుదోఁక యులర
కారశిఖరి గీలించిన మేఁకశకల
మునుఁగ ధవళాంగకల్పితంబైన పసిఁడి
పల్లమును రత్నకింకిణీ పరికరంబు
నమర వృషభేంద్రుఁ డాయితంబై తనర్చె

(ప్రెగడగారి హరివంశము)

విభూతికి :—

సీ. భసితంబు వేదోక్త పదనిరూఢంబగు
భసితంబు మునిజనప్రాణపదము
భసితంబు సర్వేశుభక్తి కారాధంబు
భసితంబు సకలశుభప్రదంబు
భసితంబు దుష్కర్మఘనపటలానిలంబగు
భసితంబు లౌకికపావనంబు
భసితంబు భవరోగభంజనౌషధమగు
భసితంబు ప్రత్యక్షభర్గమూర్తి
భసిత మనవరతాశేషభయాపహారంబు
భసిత మనఘసుజ్ఞానవైభవకరంబు
భసిత మాభరణము యోగివిసరమునకు
భసితమహిమ వర్ణింపంగ బ్రహ్మతరమె

సీ. కపిలవర్ణము గోవు కడునొప్పునందినాఁ
జనియించె దద్గర్భమున విభూతి
నల్లని మేనవు వర్ణన కెక్క భద్రనాఁ
దద్గర్భమున భసితంబుపుట్టె
తెల్లని ధేనువు నేపారు సురభినాఁ
గలిగె భస్మంబు తద్గర్భమునను
పొగచాయగల యావు పొలుచు సుశీలనాఁ
క్షారంబు వొడమె దద్గర్భసరణి
చిత్రవన్నియలను సురుచిరమందాల్పు
కత్తి మనోభిధాన మంగీకరించుఁ
బ్రభవమొందె దదీయగర్భమున రక్ష
పంచముఖముల నిట్లుద్భవించె భూతి
(కుంటముక్కల తిమ్మయ - శైవాచారసంగ్రహము)

శా. ఆజ్ఞాసిద్ధికరంబు ముక్తిదము చిత్సాంద్రానందసంధాయియై
వజ్ఞానాంకురశిష్టబీజము ప్రభావప్రోథసంవిత్కళా
విజ్ఞానావిభవప్రదాయకము లక్ష్మీకారణం బూర్జిత
ప్రజ్ఞామూలము భక్తలోకము సకం బంచాక్షరీమంత్రమున్

(వీరమాహేశ్వరము)

సీ. కమలజాండంబులు కందుకంబులు సేసి
రొండొండ తాటింపనోపువారు
విలయవహ్నులఁ బట్టి పసదండలుగఁ గ్రుచ్చి
యురమున ధరియింప నోపువారు
తివిరిసంహారభైరవునైనఁ బోరిపోవ
నొకమాత్ర వసిమాల్ప నోపువారు
కాలచక్రక్రియాఘటనంబు ద్రిప్పి
రొండొకలాగు గావింప నోపువారు
ప్రమథవీరులు వివిధరూపములతోడ
హాసవలనద్ఘనదానవాద్యలఘుగతులు
వెలయ గోటానకోటులు కొలిచి.........
రతఁడు హరుఁగొల్వనేతెంచునవసరమున

బ్రహ్మకు :—

చ. వలపెటువంటిదో ముసలివాఁడనవచ్చునె యాద్రిరయ్య! బె
ట్టులజవరాలుదాఁ జదువులోన జపంబులలోనఁ జాయ ద
గ్గలముగ నెల్లప్రొద్దును మొగంబున గట్టిన యట్టులుండు నీ
నలువకు సంధ్యగాములు నవ్వువిధాలకుభంబు లీవుతన్

(దైతరాజు ముమ్మయ్య - విష్ణుకథానిధానము)

సీ. పైఁడిచాయలతోడి పద్మసంపుటముల
మెలఁగుజేజుల తేరు గలుగునతని
మొకరితుమ్మెదలకు మకరందరసధార
లొసఁగు బీఠమున గూర్చుండునతని
పక్షీంద్రుల మానసములలో విహరించు
గోమురాలి కింపులుగులుకునతని
దిక్కులు నాల్గింట లెక్కదప్పకయొప్పు
నాననంబుల మాటలాడునతనిఁ
గనిరి యింద్రానలాంతకదనుజవరుణ
పవనధనదఖేశానపూర్వకముగాఁగ
సమరులందరు మధుకైటభాసురేంద్ర
మదవిమర్దకనాభిపద్మజుని నజుని

(నిశ్శంకుని కొమ్మయ)

సీ. మహనీయతర యజమాన సూత్రంబులు
జపియించు ముఖచతుష్టయముదనర
పావననవనీతపరిలేపనంబున
మెఱుగెక్కియున్న క్రొమ్మేను వెలుఁగ
బహుచిత్రమృదుసూక్ష్మపక్ష్మశోభితమైన
హరిణాజినోత్తరీయంబు మెఱయ
శ్రీవత్సలాంఛనశ్రీమూర్తి చింతనా
సంభృతానంద బాష్పములు దొరఁగ
శారదాదేవి సావిత్రి శ్రద్ధ తుష్టి
మఱియుఁ గుశసూత్రి కాంచి ధామములఁబెట్టి
నెమ్మిఁగొలువంగ దర్భాసనమ్ము మీఁదఁ
జూడ నొప్పెఁ బితామహసోమయాజి

(కుడిచెర్ల తిప్పరాజు - కాంచీమహాత్మ్యము)

సీ. వేదాదులగు మహావిద్యలెన్నియుఁ గూడి
మూర్తిమంతంబులై మొనసి కొలువఁ
గ్రతుమరీచ్యంగిరశ్శాండ్యాదిసంయమివరుల్
పలుమాఱు గనుసన్నఁ బనులుసేయ
సురసిద్ధకిన్నరగరుడవిద్యాధర
యక్షాదు లంతంత నభినుతింప
నారదవిశ్వావసుతుంబురాంగిర
కలరుతు లుభయపార్శ్వముల మెఱయ
భామతోఁగూడి యానందభరితుఁడగుచు
సత్యలోకేశ్వరుండుండు సంస్తుతింప
నిమ్మహాసృష్టి కెల్లను నితఁడు గర్త
చూడుమీ బ్రహ్మలోకంబు సుభగమూర్తి

(పెదపాటి సోమయ - కేదారఖండము)

సరస్వతికి :—

చం. అమృతమువంటితల్లి కమలాసనుపట్టపుదేవి వేదశా
స్త్రముల విహారభూమి కలవాణులకెల్లను పల్కుదోడు వి
శ్వమున సమస్తవిద్యల విశారద శారద నాదువక్త్రప
ద్మమున వసించి మత్కృతి చమత్కృతి పుట్టఁగఁజేయుఁగావుతన్

ఉ. వెన్నెలరూపు గప్పురపువేలుపు పటీరపుబొమ్మ తెల్లఁ దా
బన్నినసొంపు తెమ్మనఁ బంకజమధ్యమునందుఁ బొల్చి క్రేఁ
గన్నుల బ్రహ్మచూచి చిలుకం బలికింపుచునున్నవాణి యు
త్పన్నసశబ్దభావరసతత్త్వము మత్కృతి కిచ్చు నెప్పుడున్

(గంగరాజు చౌడన్న - నందచరిత్రము)

సీ. సింహాసనము చారుసితపుండరీకంబు
  చెలికత్తె చెలువారు చిలుకకొలికి
శృంగారకుసుమంబు చిన్నిచుక్కలరాజు
  పసిఁడికిన్నెరవీణ పలుకుఁదోడు
వలువసొమ్ములు మబ్బులు కేళిగృహములు
  కలుకుటద్దంబు పక్కాపుటమునను
వేదాదివిద్యలు విహరణస్థలములు
  చక్కనిరాయంచ యెక్కిరింత
యొపుడు నే దేవి యా దేవి యుందుకాంత
చంద్రచందనమందారసారవర్ణ
శారదాదేవి మామకస్వాంతవీథి
నిండువేడుక విహరించుచుండుగాత

(శ్రీనాథుని నైషధము.)

ఉ. చీటికిమాటికిన్ మొగుపుచేతులు మాలి ఘటించి మ్రొక్కెదన్
పాటలగర్భబోటికి మహాకవికాంక్షితకల్పకాటవీ
వాటికిఁ దారహారహిమవల్లభమంజులపుష్పమంజరీ
జూటికి వల్లకీస్ఫురితశుద్ధవరాటికి వాగ్వధూటికిన్

(భావన పెమ్మన - అనిరుద్ధ చరిత్రము)

విష్ణుస్తుతి.

సీ. ఎవ్వని పొక్కిట నీరేడు జగములఁ
  జన్నిన విభుఁగన్న పద్మమలరు
నెవ్వని యురమున నిందిర సవతియై
  చిరలీఁ గౌస్తుభ శ్రీ చెలంగు
నెవ్వని చేతుల హేతులారఁగ గదా
  కరవాల శంఖ చక్రములు మెఱయు
నెవ్వని యంఘ్రి నున్నిటిబావములు కాచు
  గఁగపుట్టిన పుణ్యకథలు వాల్చు

నట్టి పరమపురుషు నాదినారాయణుఁ
బుండరీకనయను భుజగశయను
జననయాత్మహరి హృషీకేశుఁ గేశవు
నిను భజింతు రఖిలమునులు సురలు.

(భాస్కర రామాయణము - యుద్ధకాండము)

శా. శ్రీరామాస్పదమైన పేరురమునన్ శ్రీవత్సచిహ్నంబుదా
నారూఢంబుగఁదాల్చి శ్రీకరగు చిహ్నంబొప్పవాఁడాటసాం
సారంబెల్లమిసేయు దేవుఁడు కృపావ్యాపక్తుఁడై మామక
ప్రారంభంబు నిరంతరాయశుభసాఫల్యంబుగాఁజేయుతన్.

ఉ. శ్రీకినిరంతరంబుఁ గడుఁజెన్నపలారఁగ రాగలీల ను
త్సేకముఁబొందియొప్పు తనదిస్తనమునా పెడు మాడ్కి నిత్యర
మ్యాకృతినైన కౌస్తుభము వక్షపయింబచరించు నుత్తమ
శ్లోకుఁడనాంబకేశుఁడు త్రిలోకుఁడు లోకముఁగాచు గావుతన్.

(ఎఱ్ఱాప్రెగడ నరసింహ పురాణము)

ఉ. శ్రీస్తనకుంకుమద్రవనిషిక్తభుజాంతరభాగవిస్ఫుర
త్కౌస్తుభనూతనార్కరుచిగర్వితనాభిసరస్సరోరుహ
ప్రస్తుతమత్తభృంగరవరాగరసోల్బణభోగిభోగత
ల్పాస్తరణుండలంచు సుకృతాత్ము లపాస్తకిల్బిషుల్.

శా. శ్రీరామాకుచమండలాంకితకాశ్మీరార్ద్రవక్షంబుతోఁ
బారావారతరంగసంగతలసత్పర్యంకనాగంబుపైఁ
గారుణ్యామృతపూరపూరితకటాక్షు శ్రీలబెంపొందుగం
భీరస్వాంతుఁడనంతుఁడాశ్రితజనాభీష్టప్రదుండెల్లెడన్.

(అన తన్న ఛందము)

శా. శ్రీరామాకృపాలిప్తవస్త్రగమదశ్రీఁబొల్చి వక్షంబునన్
శ్రీవత్సాంబు వెలుంగఁగౌస్తుభము లక్ష్మీదీపమై యొప్పున

దైహికేలనలోలదిక్కుడగు శ్రీదేవుండు కృష్ణుండు
సద్భావంబొప్పఁ గృపావలోకనమునం బాలించుఁ ద్రైలోక్యమున్.

(రెడ్డిపల్లె ముద్దమరాజు-అష్టమహిషీకల్యాణము)

శా. ఓనారాయణ యోముకాసురహరా యోభక్తచింతామణీ
యోనీలాంబుదవర్ణ యోగుణనిధీ యోలోకరక్షామణీ
యోనీరేరుహపత్రనేత్ర కృప నాయుల్లంబులోనుండవే
యోనావే భవబంధముల్ దెరపవే యోదేవకీనందనా.

(సోముని హరివంశము)

శా. ఓలక్ష్మీపతి యోపురాణపురుషా యోపుణ్యసంకీర్తనా
యోలోకేశ్వర యోగజేంద్రవరదా యోద్వారకావల్లభా
యోలీలామనుజావతారఘటనా యోకృష్ణ యోయచ్యుతా
యోలీ న్నాదు మనస్సరోవరములో నోలాడవే యోహరీ.

మ. జయనారాయణ పుండరీకనయనా శార్ఙ్గీ జగన్నాయకా
జయపీతాంబర భక్తవత్సలవిరించిస్తోత్రపాత్రక్రియా
జయ జంభారివిరోధివిక్రమకళాశ్లాఘావిఘాతక్రియా
జయగోవింద ముకుంద మందరధరా శౌరీమురారీహరీ.

చం. అనవృశసర్వశాస్త్ర నిచయంబుల గొప్పపురాణపంక్తిలో
మిసిమిసమస్తవేదముల మీఁగడ మంత్రచయంబులోని యా
య్యసుర విశిష్టధర్మముల యుక్తి తపంబులచేవయుంచునిం
పెనఁగఁగ నీదునామము మునీంద్రులు సెప్పుదు రర్థి నచ్యుతా.

ఉ. అంగజగాల మూపదకు వ్యాధులకెల్ల బొజంగు భీతికిం
గొంగ దరిద్రవృత్తముకు గొయ్య యఘంబులవేరువిత్తు దు
ష్పంగతి కెన్నుపమ్మెట విపత్కరణంబుల డెత్తి దేవ నీ
మంగళనామధేయము సమాశ్రితభక్తివిధేయ యచ్యుతా.

(జైతరాజు సమ్మయ - విష్ణుకథానిధానము)

సీ. నారాయణునకుఁ బ్రణామంబు గావింతు
నడుగుల కెరఁగుదు నచ్యుతునకుఁ
గైటభారికి నమస్కారంబు వాటింతు
మ్రొక్కు సేయుదు నాదిమూలమునకు
వందనం బొనరింతు వాసుదేవునకును
దండ మొనర్తు గదాధరునకుఁ
బ్రణుతిసంపాదింతుఁ బరిపూర్ణమూర్తికి
నంజలి ఘటియింతు నఖిలపతికి
ననుచు నానందభరితులై యమరదైత్య
మునిసరోరగముఖ్యులు వినతులగుచుఁ
గొలువనొప్పు జగత్పతిఁ గొలుతునిన్ను
నఖిలభూశాస్త్రి యాదినారాయణాఖ్య.

సీ. అరఁగాఁబడిన నల్లనేరెడుబండు
మెఱుఁగున మెఱుఁగారు మేనివాఁడు
విడ విడ విరిసిన విరితమ్మిరేకులఁ
దెగడు కన్నులుగల మొగమువాఁడు
మెండైన యేనికతొండంబు మెచ్చని
యిరుదోయి చేతులం జరగువాఁడు
దొమ్మిదిరూపుల తుమ్మెదవాయని
పుల్వదామరగల బొడ్డువాఁడు
కలిమిముద్దియ యురమునఁ గలుగువాఁడు
కడగిమిన్నేటిసెలయైన యడుగువాఁడు
వన్నెగల పైడిచీరల వన్నెకాఁడు
నేఁడు నాదూస్కి జట్టపై నిలిచెననుచు

సీ. కమలజాదమ్ముఁడు గొమరుండుఁగూడి నీ
మూర్తియుఁ గీర్తియు మూదలింపఁ
చతురాస్యు చదువులఁ జననియుఁగూడి నీ
యునికియు మనికియు నుచ్చరింప
హరుశిరోమాల్యంబు వరధనుప్రభయు నీ
యడుగును మడుఁగును సంగలించ
శివుని రథంబును జెవికుండలములు నీ
యజ్జయు సజ్జయు ననుసరింప
ననుసరింపఁగ నేర్తువీ వఖిలజగము
జగము లోఁగిఁబ్రోవ నిల్చిన జగదధీశ
యీశ వాణీశ నిర్మలహృదయవాస
వాసుదేవ జగత్త్రయావాసదేవ.

సీ. సూర్యబింబోలు గౌస్తుభముపైఁ బ్రాలంబ
మనిరెడు బరివేష మతిశయిల్ల
మేఘంబు సరియైన మేనిపైఁ బీతాంబ
రప్రభయును దటిత్ప్రభలు మెఱయ
నిండుఁ జందురు నవ్వునెమ్మొగంబున సుప్ర
సన్నతయును సుధాసారమమర
జలజంబుఁ దెగడెడు చరణంబునను దివ్య
దీర్ఘికయును బుట్టుదేస బొలుఁగ
హస్తములఁ శంఖచక్ర గదాంబుజంబు
లమర ధర్మార్థ కామమోక్షముల మాడ్కి—
నఖిలలోకేశుఁ డాద్యుఁ డవ్యయుఁ డమేయుఁ
డమ్మహాత్ముండు మెరయు నారాయణుండు.

సీ. బాల్యంబుతోఁగూడ రక్కసి చన్నులఁ
 బాలుద్రాగిన ప్రౌఢబాలుఁ డితఁడె
వ్రేల్మిడిఁ జాణూరువిరచి లోకములు మె
 చ్చించిన యాజిగజెట్టి యితఁడె
దుర్వృత్తుఁడగు కంసు దునుమి యాతని తండ్రిఁ
 బట్టంబుగట్టిన ప్రభువితండె
సత్యభామకు పారిజాతంబుపైఁగల
 కోర్కిదీర్చిన రసికుండితండె
వెన్నలును గోపికాచిత్తవిత్తములును
నరసి మ్రుచ్చిలనేర్చు నా హరి యితండె
శ్రుతిశిరోభాగములఁ దన శుభగచరణ
సరసిజామోదమున నాను జతురుఁ డితఁడె.

(పాండవోద్యోగము)

సీ. తొమ్మండ్రు కొడుకులఁ దోలి వేలుపుల జేయ
 బోధించెనే దేవు బొడ్డుదమ్మి
మూఁడుత్రోవలఁ బాఱు మున్నీటి కర్తనాఁ
 జరగు నే దేవుని పాదతటిని
వందొండు రూపుల పగలింటిరాజు దా
 వలతి యే దేవుని వలనుఁ గన్ను
వేయిమోనికొల్పుడిబ్బాలతోఁడఁ బడగల
 మ్రోల్పు నే దేవుని మొలక పాన్పు
మునుల కెల్ల నే దేవుని మూర్తి వెలుఁగు
హృదయగేహంబులో దీప వొత్తివట్లు
హరి మురారి సద్దేవు మహానుభావు
మానసులోఁ గంటి భవములు మాననంటి.

సీ. పుండరీకములతోఁ బురుడించు కన్నులఁ
గారుణ్యమను తేనె కడలుకొనఁగ
మందారశాఖతోఁ మలయఁజాలెడు కేలఁ
గాంచనవస్త్రంబు పండువెలుఁగ
నుదయాద్రితటముతో నొద్దించు నురమునఁ
గౌస్తుభంబను దివాకరుఁడుఁ దోఁపఁ
నాకలోకంబుతో నవ్వు పాదంబున
నాకాశనది యను నమృతబెంపు
నమృత ధారాధరము మాటలాడినట్లు
భాగ్యదేవత రూపు చేఁబట్టినట్లు
లలితగతినున్న సద్గుణాలంకరిష్ణు
విష్ణుఁజూడఁగంటి భవములు వీడుకొంటి.

సీ. పన్నగంబుల రాజుఁబగవాఁడు గూడి నీ
శయనంబుఁ బయనంబు నంతరింప
దుగ్ధవారాశికూఁతురు నాలుఁగూడి నీ
కరణంబుఁ జరణంబు నవధరింపఁ
జందురు చలికాఁడు సైదోడు గూడి నీ
యుల్లంబు వొల్లంబు నుపచరింపఁ
దామరకంకవాఁడు దయితుండుఁ గూడి నీ
బడినూపు గుడినూపుఁ బరికరింపఁ
గంపమానమనోద్యానగతులు మాన
నేకతంబున్న మునులను నేకతంబు
లేక పొడగానవచ్చు నీలీలఁగావ
నన్యుఁడేనాటి ధన్యుండ యంబుజాక్ష.

(పోతన)

సీ. నీలాద్రి దనరు మాణిక్యపు శిఖరంబు
క్రియ నూత్నరత్నకిరీట మొప్పఁగ
గగనంబు వదిలించక్కటి నొప్పు నరుణాంశు
కరణిఁ గౌస్తుభము వక్షమున వెలుఁగ
జలరాశి బొదివిన సాంధ్యపయోదంబు
క్రమమున పీతాంబరము దలిర్ప
మేచకాభ్రంబున మెరయు సురేంద్ర చా
పము లీల వనమాల ప్రస్ఫురిల్ల
వల్లవానుజాయు మేనొప్పఁ దెల్లదమ్మి
విరుల సిరిగన్న కనుదోయి యరుదుగాఁగ
వెలయు జగదీశు సకలహితార్థజన్మ
జన్మవిరహిత వసుదేవజాతఁ గాంచి

(త్రిగడగారి నరసింహాపురాణము)

దశావతారములను - భీష్మున చెప్పినది.

సీ. శ్రుతి సుధాత్మ్యభక్త సురజననీ వధూ
మల్ల శంకర ధర్మమహితబుద్ధి
కగకూర్మకిటి నరమృగకుబ్జ రామరా
మానంత బౌద్ధ కల్క్యాహ్వయముల
సమదిమంథరకు దానవబలార్జునపంక్తి
ముఖముష్టికస్థి విముక్తఖలుల
పుచ్ఛాగ్రవృష్టవిస్ఫురదంష్ట్రనఖగుణ
పరశుబాణకరాంగఖురపుటముల
జెరిచి తార్చి యెత్తి చేరి బంధించి ని
ర్జించి యేసి తూర్చి చెరిచి వాట్ల
గడఁగనున్న శౌరి కరుణాకరుఁడు శుభా
కరుఁడు మాకు భీష్టపరుఁడుగాత.

ఆంధ్రకవి రామయ్య - విష్ణుకంచీమాహాత్మ్యము

సీ. శ్రుతులును నిర్జరస్థితులును మఱుగింప
 నిగుడింపఁజాలు నీనేర్పుకలిమి
ధరణియు రిపుగర్వసరణియు ధరియింప
 హరియింపఁజాలు నీయమలపుకలిమి
భ్రాత పర్మిలిగన్న మాతను బాలింపఁ
 లాలింపఁజాలు నీలావుకలిమి
గోమని రవిసుతావాహిని సాధింప
 భేదింపఁజాలు నీపేర్మికలిమి
జనులఁబాతకజనులను జయపనురూప
సలరు నీనేర్పుకలిమి చిహ్నములు నీకు
మత్స్యకూర్మ మహీధర మనుజసింహ
ఖర్వ రామ త్రయీబుద్ధ కలికితులు.

శ్రీలక్ష్మీ - ఎఱ్ఱాప్రెగడ నరసింహపురాణము.

ఉ. చందనచారుపత్రకము సంస్తుతకౌస్తుభకర్ణికంబున
స్పందితలాంఛనభ్రమరసంజమనోజ్ఞము నై తనర్చు గో
విందు నురస్స్థలంబు లసదరవిందముగా సొగయించియున్న యా
యిందిర మాచుగాత కృపనింపఁ జూపుల భక్తసంతతిన్.

పోతరాజు భాగవతము - దశమస్కంధము.

మ. హరికిం బట్టపుదేవి పుణ్యములప్రోవర్థంబు పెన్నిక్క చం
దురు తోఁబుట్టువు భారతీగిరిసుతల్ తోనాడు బూఁబోడి తా
మరలందుండెడు ముద్దరాలు జగముల్ మన్నించు నిల్లాలు భా
సురతన్ లేములఁబాపు తల్లి సిరియిచ్చు న్నిత్యకల్యాణముల్.

సుదర్శనము — వీరమాహేశ్వరము.

సీ. దైతేయకాంతల తరుకుఁ గమ్మావుల
 వీటికాశ్రీలకు వీడుకోలు
వేల్పుటిల్లాండ్ర గ్రొవ్విందపు జన్నులమీఁది
 యుబ్బు పయ్యెదలకు నిలువనీడ

విశ్వజగత్త్రాణా విజయలక్ష్మీ గాఢ
బిరుదోత్సవములకుఁ బెండ్లివిందు
పరిపంథివాహినీ పరిచిత పరాభవ
ప్రాప్తి సంకథలను బాయుద్రోవ
సేసితయ్యాది విలసిల్లుఁ జక్రమహిమ
నది ప్రయోగింపనెత్తె నయ్యచ్యుతుండు
విలయసమయ సముద్భూతవిపులదహన
దారుణ స్ఫూర్గనంబు సుదర్శనంబు.

పోతరాజు భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.—

సీ. ప్రళయ మార్తాండ మండల చండతర సము
ద్భూతభూరిప్రభాపుంజమగుచు
ఘన సహస్రార నిర్గత మహోగ్రానల
జ్వాలావలీఢ దిగ్జాలమగుచు
సహజ తేజోవిశేష క్షణాంతరుద్భూత
సర్వ దివ్యాస్త్ర విస్తారమగుచు
గళిత నిర్ఘాత సంఘాత భీషణఘోష
నిర్భిన్న రాక్షస గర్భమగుచు
సకలశుక ముఖ్యముని యోగిజనసమగ్ర
మహిత నిగమార్థ సంస్తూయ మానమగుచు
వచ్చె మానసవేగమై వనజనాభ
దాసభయకర్శనంబు సుదర్శనంబు

భావన పెమ్మసంగారి అనిరుద్ధ చరిత్రము.

సీ. రక్షోవధూవృత్త వక్షోజ పరివిప్త
కుంకుమక్షోదంబు గ్రొవ్వడంచి
శక్రారి మదవతీ వక్త్రాలకా భోగ
ఘనతమః పరిభాగ గరిమ నడంచి

క్రొవ్వాఁడి యాయవనిగ్రైవేయ మణిహార
కహ్లార దీపుల గర్వమడఁచి
దైవతాహితవీరతరుణీసముల్లాస
దరహాస చంద్రికా దర్పమడఁచి
చటుల సంవర్త పరివర్త చండకిరణ
శతశతాఖిల పరిదీప్తసార ఘోర
దర్శనం బగుచట్టి సుదర్శనంబు
గలుగ నీకసాధ్యంబులు గలవె కృష్ణ.

సోముని హరివంశము:-

సీ. దైతేయ మదవతీ ధమ్మిల్లముల తోడ
విరుల సత్తావికి వీడుకోలు
దనుజశుద్ధాంత కాంతాకటాక్షములతోఁ
గలికికాటుకలకుఁ గానివాని
దానవమానినీ స్తనకుంభములతోన
జవవుబయ్యెదలకుఁ బాయు తెరువు
దైత్యావరోధవధూయధరములతో
సొబగుపీడెములకుఁ జక్కుడుదురు
చేసె సురసుందరీ కరాశీరకాల
వృంతచలితాంతకుంతలవిలసదింద్ర
నీలవధూటీలలాటి కాంకుమాంబుఁ
బడిలకుం బంపఁ జక్రంబ నీధరమా కాదె.

మ. సతతంబు న్మాతియుంతు జంతువులకు సంసార క్రియారంభగా
ఉత శ్లాఘ్యస్థితిపాత్రపతిమగుటన్ సంగ్రామ భీమభ్రమా
గతగేహాంతికదీర్ఘ కాలవటలుత్కంఠ వ్యధాచ్ఛాదన
ఘటనోత్పాదిత కేలిలావిరసరత్నప్రసమున్ జక్రమున్,

సోముని హరివంశము - పాంచజన్యము.

సీ. వడఁకె జన్నగరాజు బడగలమీఁద వ
ర్వ్యంవహో కాంతి పేరుర (రణ) మునూప
నెల్లూతలూగిన యుదయా స్తగిరులచే
నాకాశలక్ష్మి కోలాటమాడఁ
దెరలెత్తి సప్తసాగరములఁ బొరలంగ
వరుణుండు గొండిలి పరిభవింప
మొకములచాయ వేరొక చందముగనిల్చి
కమలసంభవుఁడు పెక్కణ మొనర్ప
మంగలములోని పేలాలమాడ్కిఁ జుక్క
లెక్కడక్కడఁ బడ దిక్కు లెనిమిదియును
బగులఁ బాతాళములును గుబ్బతిలఁ జెలఁగె
శౌరి పూరింప నప్పాంచజన్యరవము.

భావన పెమ్మనంగారి అనిరుద్ధ చరిత్రము.

ఉ. ధన్యవిభూతిశోభితుఁడు తామరసేక్షణుఁ డొత్తె నూర్జిత
ధ్వన్యతులోగ్రకాదళితదానవసైన్యము ధూతభూతచై
తన్యము దోషితీండ్రముఖదైవతసంస్తుతిమాన్యము న్నదీ
జాన్యుదరాంతరస్థగితపన్నతజన్యము పాంచజన్యమున్.

గరుత్మంతునికి - అనుశాసనికము - సోమయాజి.

చం. భుజగరకంధరుండు దృఢకాయుఁడు దీర్ఘముఖుండు రక్తలో
చనుఁడు మహోత్తమాంగకుఁడు సానుసుసంగత పక్షసారమం
డనుఁడు ఖరిస్ఫురద్ద్యుతివిడంబితబాలదివాకరుండు లో
కభయదపర్వనిర్వహణకారి సుపర్ణుఁడుపుట్టె భూవరా.

భావన పెమ్మనంగారి అనిరుద్ధ చరిత్రము.

సీ. ఘనపక్షవిక్షేపజనితవాతాహతిఁ
బర్వతశ్రేణుల పాదుగదల
విపులాస్యకర్ణికావిర్భూతదీప్తుల
మలయాద్రి యావ్యాల వెలుఁగఁజేర
శతకోటిశరచండజవభవారవముల
శరధులు ఘూర్ణిల్లి బరలుగదవ
వితతాద్భుతాపాది విభ్రమాదితకాంతి
దెసల హేమద్యుతి దీటుకొనఁగ
సిద్ధచారణగణనుతశ్రీ (దవ) ర్పి
మింటఁబరగు రెక్కలతోడి మేరువనఁగ
వచ్చెదనరాతి శకలంబుఁ బిచ్చలింపఁ
బక్షిదేవుండు బుండరీకాక్షుకడకు.

ప్రెగ్గడ హరివంశము.

సీ. పర్వ (పక్షీనుఁడై) చను పతంగుండు గ
ఁడో కాక యరయ సన్మేరుగమున
నెఱకలు వడసి మొయ్యెడఁ బ్రవర్తిల్లెడు
మేరఁగాంచెనో కాక మేరుశిఖరి
అంబరశ్యామాక యంబుధి పొగరుగా
భ్రమసి మొక్కెనో గాక బాడబాగ్ని
హైమమై పరగు బ్రహ్మాండంబు పక్వమై
తగఁబుట్టెనో కాక ఖగ మొకండు
వైనతేయుండు సీపృశవ్యాప్తిదీప్తుఁ
డాతఁడో కాక యితఁడని యఖిలజనులు
బహువిధానుమానారంభపరతఁజూడ
నరుగుదెంచెఁ బక్షిప్రభుఁ డభ్రవీథి. (అ౬-141వ)

సోముని హరివంశము.

మ. హరిదంతద్విపదంతకుంతశిఖరాహంకారనిశ్చింత ని
ర్జరరాజార్జితవజ్రజర్జరితవిచ్ఛాయైకరోమచ్ఛవి
స్థిరవిద్యుత్ప్రతిపక్షపక్షుఁడయి వచ్చెన్ వైనతేయుండు భా
స్కర బింబమ్మును సంబరమ్ము దగమ్రింగం బట్టుచందమ్మునన్.
(స్కరబింబ ప్రతిబింబ మంబరము మ్రింగంబోలు చందంబునన్.)
(ముద్రితప్రతి)

నన్నయభట్టు - ఆదిపర్వము.

ఉ. అతతపక్షమారుతరయప్రవికంపితఘూర్ణితాచల
వ్రాతమహార్ణవుండు బలవన్నిజదేహసముజ్జ్వలప్రభా
ధూతపతంగతేజుఁ డుదితుండయి తార్క్ష్యుఁడు తల్లికిన్ మనః
ప్రీతి యొనర్చుచు న్నెగసె భీమజవంబున నభ్రవీథికిన్
నిశ్శంకుని కొమ్మన.

సీ. కులగురాయుఁడు తమ్మికొలఁకుల చెలికాని
బండిబోయినితోడి పాలివాఁడు
పన్నగస్త్రీలకు బాలింత్ల పసపాస
మగుడింప నోపిన మగల మగఁడు
దంభోళి కోకయిరాక కాఁకు కానిక సేసి
యమృతంబుఁ దెచ్చిన యనఘుఁడు
వినత ముద్దులపట్టి వనధి చెంగట బోయ
పగతు నాఁకలిగొన్న భవ్యబలుఁడు
పక్షములు దాల్చివచ్చిన పసిఁడికొండ
యట్లు విలసిల్లు మేటి వాహనముగాఁగ
నడచె హతశేష దైత్యసైన్యములు దాను
నసురకులమర్దనుండు జనార్దనుండు.

ఆంధ్రకవి రామయ్య - కాంచీమాహాత్మ్యము.

సీ. గజకచ్ఛపంబులై ... రసి ...
కుతలోనికిని రాజభీతి
సకల లోకములు నే జవసత్వసంపన్న
ఖురళికాయాత్రకు గొమ్మదంబు
బలభేది వజ్రమే యాలము రేకలలోనఁ
జిక్కి పెంపె ... ... చితపుల్ల
కద్రూతనూజవర్గంబులే మహనీయ
నాగ్రహాగ్నులకుఁ జొక్కాకు వటువ
యాలిఁడు హరిఁగొల్వ నచ్చోటి కరుగుదెంచె
శంఖచూడాసుదక్షిణత్వ మపరోహ
వాహనోదారకాభీలసాహసైక
జనితదాక్షిణ్యుఁడైనట్టి వినతపట్టి.

భైరవుని శ్రీరంగ మాహాత్మ్యము.

ఉ. ఆయతచండతుండనిహతాహీనికాయుని తప్తహాటక
చ్ఛాయుని సర్వవేదమయసన్నుతకాయుని దేవదానవా
జేయుని సప్తమేయుని సశేషవిహంగకులాధిపత్యధౌ
రేయునిఁ బ్రస్తుతింతు సుచరిత్రవిధేయుని వైనతేయునిన్.

భాగవతము - దశమస్కంధము.

క. అక్షీణకనకసన్నిభ
పక్షయుగోద్భూతఘోరపవమానమహా
విక్షేపకంపితాసే
రక్షోనిధ కేంద్రుఁడగుచు గరుడుఁడు వచ్చెన్.

భాస్కరుని రామాయణము - యుద్ధకాండము.

సీ. కుప్పించు సురపతి కుంభిని వడిగ్రుంగి
సర్పాధిపతితలల్ చదియఁబడుచు
నెగయ నూఁకున మీఁదికెత్తిపారిన తరు
శ్రేణులు చుక్కలం జెదరఁబడవ
నెఱులు పారించునేపునం గడలెత్తి
యేచు వారాసులు నెడములొత్తఁ
బరుచు బల్విడి పత్త్రిపంక్తులు నుడిఁగొంచు
వలయంపుఁగొండ యావ్వలికిఁ దూలఁ
పర్వతములు వడఁక బ్రహ్మాండకోటర
మ్రుస్సువ గగనవీథి వరుగుదెంచ
రఘుకులేంద్రబంధవిఘటితత్వరితాంత
రంగుఁడగుచు నవ్విహంగవిభుఁడు.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము - విష్వక్సేనునికి.

కం. శ్రీరమణీచరణసేవా
చారనిరూఢావధాను సత్కారిజయ
శ్రీరాజమానుదానవ
వీర భయంకరునిఁ దలఁతు విష్వక్సేనున్.

రాజుకవి రామయ్య - కాంచీమాహాత్మ్యము.

శా. ఆపాదప్రకటాదిసాధనపరాహీనప్రభాంగీకృతా
భవ్యాంగద్యుమణిద్యుతిప్రకరుఁడై పీతాంబరాలంకృతున్
విష్వక్సేనుని గౌస్తుభాభరణు సూరిన్ శ్రీయుతుం గొల్చియా
విష్వక్సేనుఁడు పంచరించు గణరాడ్విఖ్యాతుఁడా చక్కటిన్.

నన్నయభట్టు ఆదిపర్వము - శేషునికి.

చం. బహువనపాదపాబ్ధికులపర్వతపూర్ణపరస్పరస్వతీ
సహితమహామహీతల మజస్రసహస్రఫణాలిదాల్చి దు
స్సహతరమూర్తికిన్ జలధిశాయికిఁ బాయక శయ్యయైన య
య్యహిపతి దుష్కృతాంతకుఁ డనంతుఁడు మాకుఁ బ్రసన్నుఁ
డయ్యెడున్.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.

మ. శయనంబై యుపధానమై నిలయమై సచ్ఛత్రమై పాదుకా
ద్వయమై మంగళపీఠమై మృదులవస్త్రంబై సమాసోచిత
క్రియలం జక్రికి నిత్యసన్నిహితమూర్తిం బొల్చు శేషాహి న
వ్యయమేధానిధిఁ గావ్యలక్షణకళాచార్యుం బ్రశంసించెదన్.

హనుమంతునికి - భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.

చం. పరిచరుఁగాఁగ జేసె నిరపాయచరిత్రుని శత్రుకానన
స్ఫురదురువీతిహోత్రుని సముజ్జ్వలమేరుసమానగాత్రునిన్
బరమపవిత్రుని న్మునిసుపర్వతతిస్తుతిపాత్రునిన్ మనో
హరఫలశేముషీకబళితాంబుజమిత్రుని వాయుపుత్రునిన్.

చిదమల్లు శ్రీగిరన్న - శ్రీరంగమాహాత్మ్యము.

శా. సంతోషంబునఁ బొంది యేలె విమలస్వాంతు న్మహాదానవ
ధ్వాంతవ్యూహవిదారణోజ్జ్వలవివస్వంతున్ యశఃపూరితా
శాంతున్ సాహసవంతు నిర్భరజయాయత్తైక విశ్రాంతు ధీ
మంతున్ ధర్మనగేంద్రకాంతుని హనూమంతున్ జవాత్యంతునిన్.

రాయసం గణపయ - సౌగంధికాపహరణము.

శా. అంతంతం గబళింపఁగాఁ గడఁగి బాలార్కున్ ఫలభ్రాంతి వే
శంతోల్లంఘనకేళి దాఁటెను సరస్వంతు న్మహాదానవా
క్రాంతారామమహీరుహంబుల సదగ్రక్రీడఁ ద్రుంచెన్ హనూ
మంతుండున్ గపి యున్నవిం గవులె సామాన్యాటవీచారముల్.

భాగవతులకు - తెలికి సింగరాజు పద్మపురాణము.

సీ. హరిసేవనామృతాహ్లాదుఁ బ్రహ్లాదును
సన్నుతచారిత్రు శక్తిపుత్రు
సంగీతవిద్యావిశారదు నారదుఁ
బుణ్యతమశ్లోకుఁ బుండరీకు
భారతసంహితాభ్యాసు వేదవ్యాసు
సతులపావనవేషు నంబరీషు
నవిరళజ్ఞానవిద్యాసముత్సుకు శుకుఁ
గ్లిష్టాఘశర్దుమగ్రీష్మ భీష్ము
నరు విభీషణు సనకు సనందుఁ గపిలు
వాయునందను శేషాహి వైనతేయు
లాదియగు భాగవతులను నాళువారిఁ
బరమభక్తిఁ దలంతుదుఁ బ్రతిదినంబు.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.

మ. వినుతింతున్ హరిభక్తిసంపున జగద్విఖ్యాతులై పుణ్యకీ
ర్తనులైనట్టి పరాశరుం గపిలు వేదవ్యాసుఁ బ్రహ్లాదు న
ర్జును రుక్మాంగదు నంబరీషుని వసిష్ఠుం బుండరీకుం బురు
త్తనయున్ భీష్ము విభీషణున్ సురమునిన్ దాల్భ్యున్ శుకున్
శౌనకున్

నారదునికి:-

సీ. ఉదయార్కరుచిఁ బోర నొలదికొన్నట్టి మే
న్వామున చెంగావి సోపనము మెఱయ
కన్నుల బరిగొన్న విద్యుల్లతలఁ జూడ్కి
యజ్ఞోపవీతంబు లరుతఁ బొలయ

ననుకైవకుసుమముఁ బెట్టిన పల్లవంబుల
చాయ పన్నెఱు గుజ్జుబడలుగ్రాల
గందువోఁ బతశేటిఁ గడిగిన శశిరీతి
యొడగలి మూర్త్యంబు గొడుగుడనర
జగతిఁ దనుకాంతి యనుపమచంద్రికావి
భాతిఁ బ్రసరింప దివినుండి పార్థివేంద్రు
కొలువునకు వచ్చె సభయెల్ల నెలమిఁజూడ
నారదుఁడు సర్వలోకవిహారశీలి

బమ్మెరపోతరాజు భాగవతము - ప్రథమస్కంధము.

సీ. తనచేతివల్లకీతంత్రీచయంబుల
సతతనారాయణశబ్దమొప్ప
నానాకవంగీతహారిగీతవరసుధా
ధారల యోగీంద్రతతులు చొక్క
కపిలజటాభారకాంతిపుంజంబుల
దిశలు ప్రభారత ధీ (తదీధితి) వహింప
తనులగ్నతులసికాదామగంధంబులు
గగనాంతరాళంబు గప్పికొనగ
వచ్చె మింటనుండి వానవనందను
గడకు మాటలాడ ... తోడ
భవ్యవిమలకీర్తిపారగుం డారాధ
నవిశారదుండు నారదుండు.

పిల్లలమర్రి పీరయ్య - శాకుంతలము.

సీ. కర్పూరపవరాగవిపాండుతనుకాంతి
యొకదొరచారుచంద్రికలుగాయ
వికటారకూటపల్లకదారముల
బద్ధజూటంబు రేయొంద చిగురులీన

హాటకాజినోత్తరీయచ్ఛాయ బ్రహ్మకే
        జఁగ్ఫ్రశానుని పొగడాయనెఱయ
కుటిలహావిర్మహీజాబ్జలలాటంబు
        నోవలిస్తైఁ జేఁసేటి నూఁగువార
వచతురానవపద్మజాం డనలిశాఖ
శంకరుం డచతుర్భుజచక్రపాణి
యఖిలలోకైకసంపూజ్యుఁ డరుగుదెంచ
నారదుఁడు శాంతిజితశరన్నీరదుండు.

నిశ్చింతుని కొమ్మయ - వీరభూహేశ్వరము.

సీ. కడిదియూర్ధ్వబుల గదిసి యూఁకలిదీర
        మించు జూఫుల నారగించువాఁడు
గడియసేపైన నొక్కెడ నూరకుండక
        త్రిభువనంబుల సంచరించువాఁడు
నూరుతంత్రులవీణ నూతనంబగు క్రియా
        హేవాక మెువ్వ వాయించువాఁడు
గోర్లదాటించి నిర్నిమిత్తంబుగ
        పేకున బోరుగావించువాఁడు
మునివరేణ్యుండు పద్మగర్భునికి నింపు
గొనలుసాగంగఁబుట్టిన కొడుకుగుఱ్ఱ
చనియె శర్వాణిఁగొలువంగఁ దనువిలాస
శారదాంబుదవర్ణుండు నారదుండు.

చంతలూరి చిక్కన్న - నాచికేతూపాఖ్యానము.

సీ. ప్రాలేయకిరణబింబస్ఫూర్తి దలపించు
        విశదంపు దను కాంతి దిశలువ్రాఁక
జగినిండ దొలఁకెడు జడకుటాకులసొంపు
        పాటించు ఘనజటాభరము మెఱయ

కాంచనమహాంజీవికానంబు గడకూడి
చెలువునావుచు మృగాజినమువనర
కమనీయకోమలకరసరోరుహమునఁ
బ్రకటితమగు విపంచికదలిర్ప
హారికథాలాపశోభితమైన యట్టి
యౌవనంబు బ్రసన్నత వలరుచుండ
గగనమునుండి సమవర్తి కడకువచ్చె
సమరసంయమివరేణ్యు విద్యాగురుండు.

కవిస్తుతి.

కవులకు - వాల్మీకిస్తుతి - కాశ్రయాని గంగాధరుని
బాల భారతము.

శా. శ్రీరామాయణకావ్యకల్పక పరించి న్వేదఘంటాపథో
ద్ధారప్రౌఢమనీషిసర్గములనిర్మాత్రాండుండవ్యకీర్తి ల
క్ష్మీరమ్యున్ భువనైకవంద్యుఁడగు వాల్మీకిం గవిగ్రామణిన్
ధారాళస్థిరభక్తియుక్తిఁదలతుం దత్త్వజ్ఞచూడామణిన్.

రెడ్డిపల్లి ముద్దరాజు అష్టమహిషీకల్యాణము.

ఉ. రామకథాసుధారసము బ్రహ్మపయోంబుధి మున్గియుండఁగా
నేమునివాక్యమందరమహీధరసన్మథనంబుచే సము
ద్దామత సంగ్రహించి విబుధప్రకరంబున కిచ్చెనర్థిమై
నామహితుం బ్రచేతసుని యాత్మజు గొల్చెద నాదిసత్కవిన్.

శ్రీనాథుని భీమఖండము.

శా. శ్లోకంబుల్ శతకోటికాండములుగా నూహించి రామాయణం
బేకాకారత మెల్లపాపముల మాయింపంగ నిర్మించి సు
శ్లోకుండైన పురాణసంయమివరుం జూతున్ మనోవీథి వా
ల్మీకిన్ బ్రహ్మపదావతీర్ణకవితాలీలానతీవల్లభున్.

కవిస్తుతి - వ్యాసులకు - గంగాధరుని బాలభారతము.

శా. సంసారార్ణవపారగుం బరమహంసవ్రాతచూడావతం
సంబున్ శ్రుతిసంకరోద్ధరణసాధక్షీరభేదక్రియా
హంసంబున్ బరదేశవంద్యు జలదశ్యామున్ మహాపాతక
ధ్వాంతసాభారతు భారతామృతనిధిన్ వ్యాసుం బ్రశంసించెదన్.

భీమఖండము.

మ. తలతున్ భారతసంహితాధ్యయనవిద్యానిర్మితిప్రక్రియా
కలనప్రౌఢ్యు మునిం గళింగతనయాంతర్వేదిపుణ్యస్థలీ
పులినాభోగకృతావతారు నపరాంభోజాక్షు నక్షీణని
ర్మలసాహిత్యకలాసమృద్ధికై పారాశర్యమౌనీశ్వరున్.

కవిస్తుతి - కాళిదాసుకు - ఆంధ్రకవి రామయ్య కాంచీమాహాత్మ్యము.

శా. ద్రాక్షాపాకనవీనవైఖరిఁ బ్రబంధస్తోమముల్ సెప్పె న
ధ్యక్షుండయ్యె మహాకవీంద్రులకు నాఁడే యెట్టిపున్నాత్ముఁడో
సాక్షాద్భారతిగాక యీతఁడు మనుష్యవ్యక్తియే యౌను సం
లక్షింపంగను గాళిదాసు కృతలీలావ్యాసుఁ గీర్తించెదన్.

సంస్కృతకవులకు - జైతరాజముమ్మయ విష్ణుకథానిధానము.

ఉ. భారవిఁ గాళిదాసు శివభద్రుని మాఘుని బాణ భామహుం
జోరు మయూరునిం దలఁతు సత్కృతియుం గవులై వివర్ధు ల
వ్వారలు వారినెల్ల నవపద్యుల నాద్యులఁ బ్రస్తుతింతు సం
సారసుఖైకసారవిలసత్కవితారసవైభవార్థినై.

గంగాధరుని బాలభారతము:-

సీ. సైవార మొనరింతు గంభీరసాహిత్య
ఘంటాపథోద్భాసుఁ గాళిదాసు
వర్ణింతు సజ్జ్వలవాణీసుధాపూర
పాథోధిపరిబాణు భట్టబాణు

ప్రణుతింతు సద్దండభాషాసమాక్షిప్త
హారబాహూకేయూరుఁడగు మయూరు
సన్నుతి గావింతు చాటుధారాప్రౌఢి
కోమలతాయుత్తు సోమదత్తు
భక్తినంజలి రచియింతు బ్రవరసేన
బాణ శివభద్ర భవభూతి భట్టహర్ష
భారవి మురారి హేరంబ చోరులకును
మఱియుఁ దక్కిన సుకవుల మతిదలంతు

శ్రీనాథుని భీమఖండము:-

సీ. ప్రణుతింతు రసభావభావనామహనీయ
కవితాసముల్లాసుఁ గాళిదాసు
గణుతింతు నిరవద్యగద్యపద్యనిబద్ధ
పరితోషితస్థాణు భట్టబాణు
భజియింతు సాహిత్యపదవీమహారాజ్య
భద్రాసనాసీను బ్రవరసేను
వర్ణింతు నంభోధివారీచిసంభార
గంభీరవాక్సముత్కర్షు హర్షు
భాస శివభద్ర సౌమిల్ల ధమ్మికులకు
మాఘ భారవి బిల్హణ మల్హణులకు
భట్టిచిత్తపకవిదండిపండితులకు
గీలుకొల్పుదు నొసలిపైఁ గేలుదోయి.

అమరేశ్వరుని విక్రమసేనము:—

సీ. భట్టనారాయణభాషారమాదేవి
లబ్ధవర్ణుల కర్థలబ్ధిఁ జేయు
బాణవాగ్భామినీప్రసవమంజరి విశా
రదుల కలంకారరమణిఁ జేయు

రాజశేఖరభారతశ్రీబహుమ్మకన్యక
సుకవీంద్రులకు భావశుద్ధిఁ జేయు
మాఘవాణీశితమారుతగతి పాగ
మతులకు రోమోద్గమంబుఁ జేయు
నని మెఱింగి వారియనుగులు దలఁచి న
మస్కరించి దండి నమ్మురారి
వామనుని గుణాఢ్యు క్షేమేంద్రు నిల నలం
కారవిధుఁ దలఁచి గారవమున.

కవినుతి - నన్నయభట్టు - గంగాధరుని బాలభారతము.

కం. శబ్దార్థరసవిశారదు
శాబ్దికమూర్ధన్యు శబ్దశాసనబిరుదున్
శబ్దానుశాసనవిస్ఫుర
శబ్దఘటారభటి నన్నపార్యు నుతింతున్.

శ్రీనాథుని భీమఖండము:—

కం. నెట్టుకొని కొలుతు నన్నయ
భట్టోపాధ్యాయు సార్వభౌముఁ గవితా
పట్టాభిషిక్తు భారత
ఘట్టోల్లంఘన సమర్థు (పటిష్ఠ) గాఢప్రతిభున్. (ఆ1-౧౫)

కవినుతి - తిక్కనసోమయాజి - గంగాధరుని బాలభారతము.

ఉ. ఆంధ్రకవిత్వతత్వమునుదంచితకీర్తిని దిక్కయజ్వ సీ
రంధ్రతరప్రభావనిధిఁ బ్రస్తుతిసేయుదు నుల్లసత్
కంధరగభీరమంజుతరగర్జితవిభ్రమభవ్యభంగి సై
రంధ్రికయైన చాటుమధురస్ఫుటబంధురవాగ్విజృంభికన్.

ఉ. పంచమవేదమై పరఁగు భారతసంహిత నంధ్రభాషఁ గా
వించె బదేనుపర్వములు విశ్వజగద్ధితబుద్ధి నవ్వఁ ద
ద్వాంచనగర్భతుల్యున కఖండితభక్తి నమస్కరింతు ని
ర్వంచితకావ్యవైభవవిరాజికిఁ దిక్కనసోమయాజికిన్.

(భీమఖండము 1-9)

కవిస్తుతి - తెలుఁగుకవుల సమూహాహ్వానము - ఆంధ్రకవి
రామయ్య కాంచీమహాత్మ్యము.

సీ. శబ్దశాసన కావ్యసంఘట్టనక్రియా
నందిత బుధవర్యు నన్నయార్యు
సాళువాభాపారచనోన్నిద్ర భద్రిత
చోరాజిఁ దిక్కన సోమయాజి
లక్ష్యలక్షణకళాలంకార సౌభాగ్య
సత్కావ్యవిన్యాసు శంభుదాసు
ఛందోనిబంధన చాతురీధౌరేయు
వాగ్ధాము వేములవాడ భీము
రసికజనపద్మదిననాథు రంగనాథుఁ
బ్రకటకృతికర్మనిస్తంద్రు భాస్కరేంద్రు
సమితరసభావు శ్రీశ్రీమురారిదేవు
సూక్తినిధాము నాచనసోముఁ దలఁతు.

వసిష్ఠుఁడు - పద్మపురాణము - మడికి సింగరాజు.

చం. కనియె శ్రుతిస్మృతిప్రకరగాథలరార్థపటిష్ఠు దివ్యబో
ధనపదవీమహత్వసముదగ్రగరిష్ఠుఁడపోవి శేవపం
జనితనితాంతపుణ్యగణపంచయపావ్రతనిష్ఠు శేముషీ
జనితహితప్రభావమునిసంఘువరిష్ఠు వశిష్ఠు నయ్యెడన్.

చం. వరమవివేకసాగరుఁడు వంశజసంభవసంభవుండు ధూ
మరహితవహ్నితుల్యుఁ డనఘానతపోనిధి విష్ణుభక్తిత
త్పరుఁ డఘదూరుఁ డాద్యుఁడు కృపారసచిత్తుఁడు దివ్యబోధను
స్థిరుఁడగు నవ్వసిష్ఠుఁ డరుదెంచె దిలీపనృపాలు పాలికిన్.

భారతము - (వ్యాసులకు)

ఉ. ప్రాంశుపయోదనీలతనుభాతు సుజ్జ్వలదండధారుఁ బిం
గాంశు జటచ్ఛటాధరుని నాగమపుంజపదార్థతత్వని
స్సంశయకారిఁ గృష్ణమృగచర్మకృతాంబరకృత్యు భారతీ
వంశవివర్ధనుం ద్రిదశవందితు సాత్యవతేయు గొల్చెదన్.

వ్యాసులకు - ప్రబంధపరమేశ్వరుని నారసింహపురాణము.

సీ. ప్రోగులై యెందును బ్రోగేర్పడక యున్న
శ్రుతులన్నియును నేరి సూత్రవఙది
ముఖ్యశాస్త్రంబులు మునికోటి చదివించి
మెల్లచోట్లను వెలయింపఁజేసి చె
నాదిపురాణంబు లష్టాదశంబుల
పేరులు పెట్టి రూపించి తెలిపి
పంచమవేదమై పరగు మహాభార
తము చేసి పురుషార్థసమితిఁ దెలిపి
పుట్టినప్పుడ సంస్కృతి పొలముఁగడవ
గట్టి మెరుకబండినప్రోడ పట్టిగనిమె
నెవ్వఁడట్టి సద్గురు నుతియించి భక్తి
విష్ణుమాహాత్మ్యకథ మీకు విస్తరింతు.

నిశ్శంకుని కొమ్మయ - వీరమాహేశ్వరము.

సీ. పులినంబు తొలఁచూలు పుండరీకాక్షుని
యవతారభేదంబు కవులరాజు
బహుపురాణగ్రంథభారతసంహితా
పరిగుంభనక్రియాపండితుండు
కత్తిపన్నియ వాఁడు కౌరవాన్వయకర్త
శ్రుతులేర్పరించిన సూత్రధారి
సిద్ధసీకారముష్టింపచాధ్యక్షుండు
శుకునికూరిమితండ్రి సకలవేది
శాంభికేయుండు యోజనగంధిపట్టి
తత్వనిర్ణేత ఘన తపోధర్మరాశి
నైమిశారణ్యమునిసభాభూమి కెలమి
నేగ నొకనాఁడు వ్యాసమునీశ్వరుండు.

పద్మపురాణము:—

చం. అతులమునీంద్రుఁ జెప్పి నిగమావళి శిష్యులందఱికిచ్చి సూత్రముల్
ధృతినొనరించి పెంపెసఁగు దివ్యపురాణములెల్లఁ జెప్పి భా
రత మనుపేరి వేదము స్థిరంబుగఁ జేసెను విష్ణుమూర్తి నా
రద మహనీయబోధను బరాశరసూనుఁ గురించి మ్రొక్కెదన్.

చిరుమూరి గంగరాజు - కుశలవోపాఖ్యానము.

కం. హరిదాసుని వనవాసుని
బరిచరితపరమహంసవాసు భాసురవాసున్
... ... ... ... ... ... ... ... ... ...
విరచింత కాశీనివాసు వేదవ్యాసున్. (అ - ప)

నన్నయభట్టు - ఆదిపర్వము.

ఉ. భారతభారతీశుభగభస్తిచయంబులఁ జేసి ఘోరసం
సారవిచారసంతమసజాలవిజృంభముఁ బాచి సూరిచే
తోరుచిరాబ్జబోధనకరుండగు దివ్యుఁ బరాశరాత్మజాం
భోరుహమిత్రుఁ గొల్తు మునిపూజితు భూరియశోవిరాజితున్.

శుకయోగికి - భాగవతము

సీ. ప్రతి నిమేషముఁ బరబ్రహ్మంబు వీక్షించి
మఱిచూడ్కి వెలుపల మఱచువాఁడు
కమలంబు మీఁది భృంగముల కైవడి మోము
పై నెరసిన కేశపటలివాఁడు
ఇరవాసి మాయ నంగీకరించిన భంగి
వసనంబు గట్టక వచ్చువాఁడు
సంగిగాఁడని వెంటఁజాటు భూతములకా
బాలురహాసశబ్దములవాఁడు
మహితపదజానుజంఘోరుమధ్యహస్త
బాహువక్షోగళాననఫాలకర్ణ
నాసికామస్తకపయోవయోగభుఁ
డైన యవధూత శుకమూర్తి యరుగుదెంచె

కశ్యపునికి - శ్రీరంగమాహాత్మ్యము.

మ. జగములాత్మకు తలంపులోన సృజియింపం జేయు వాగ్వల్లభున్
మిగులంగూర్మి తనూజుంగాం గనిన లక్ష్మీనాథుం డెవ్వానికిం
బాగడొందన్ సుతుండయ్యె నట్టి సుమహాత్మున్ బ్రశంసింపంగాం
దగదే కశ్యపసన్మునీంద్రుని విశుద్ధజ్ఞాననిస్తంద్రునిన్.

(అ 1-ప-24)

భరద్వాజునికి - కుడిచెర్ల తిప్పరాజు కాంచీమహాత్మ్యము.

మ. జ్వలదగ్నిప్రథమాన తేజుని భరద్వాజు న్నిసర్గాతత
లలితభాస్వత్పింగళజటాలంకారుం గృష్ణాజినో
జ్జ్వలసంవ్యాను తపఃకృశీకృతతనున్ శాంతాత్ము బ్రహ్మైకని
శ్చలచిత్తు న్విజితేంద్రియుం బ్రముదితస్వాంతుం గృపావంతునిన్.

శ్రీనాథుని నైషధము—

శా. ఘోరంబైన తపోవిశేషమున సద్యోజాతవక్త్రంబునన్.
గారీవల్లభుచేత దీక్షగొనుచున్ సప్తర్షులందొక్కండై
తారారాశి నలంకరించి కనియెం ద్రైయ్యర్థసంఘాతమున్
భారద్వాజ మహామునీంద్రుండగదే భక్తింబ్రశంసింపగన్.

(అ 1-19)

బృహన్నారదీయము—

శా. అంభోజాసనసూనసాంబుజభవుం డధ్యాత్మవిద్యోన్నతా
రంభుం డిద్ధతపోవిశేషశమితప్రస్ఫీతఘోరాఘసం
రంభుం డంచితశాంతిసంయుతుండు భారద్వాజమహామునీంద్రుడు
జృంభించె న్వరసప్రసంగవిమలశ్రేణీసముద్భాసియై.

విశ్వామిత్రునికి - శాకుంతలము - పిల్లలమఱ్ఱి వీరయ్య.

సీ. పంచాక్షరీమంత్ర పరమపావనిమదర్థ
వాసనాసురభి యెవ్వానిబుద్ధి
శ్రుతిపారపూతవాక్ప్రతిమాఖస్తుతులచే
వదలెనెవ్వడు నవస్వర్గసృష్టి

జామాతృఁడయ్యెఁ దక్షశక్తి నెవ్వఁడు
బ్రహ్మర్షియై మెలఁగు బ్రహ్మరథముఁ
బండెనవాఁడి దివంబు గంచియుప్పించె ని
శ్శంక నెవ్వఁడు హరిశ్చంద్రునకును
పద్మమహోత్సవమందు సకలలోకైక వినుతుఁ
డౌర్వసేయునితోడి మండ్రాటకాఁడు
నిష్ఠతోడుత గాశ్వర్యనియమవృత్తిఁ
దపమునకునుండె నంబికాధవుని గూర్చి.

గౌతమునకి — పెదపాటి సోమయ కేదారఖండము.

సీ. చరియించువారికి సంకల్పసిద్ధిగా
నిర్మించె నెవ్వాఁడు నిజవనంబు
పార్వకాలిక ఫలసస్యంబు గల్పించి
వరముని శ్రేణి నెవ్వాఁడు బ్రోచె
చీకటితపస్సేసిన నెవ్వఁడు వలించె
నింద్రుసితను వెల్ల హేయముగను
సుర్వీసుర శ్రేణి గోమారి లేకుండఁగఁ
బలికె నెవ్వఁడు శాపంబు మెరసి
యట్టి శ్రీవీరశైవాగమాదివేది
యైన గౌతమసంయమి యాశ్రమంబుఁ
బొంత నెంతయు నొప్పారి పొగడ నెగడు
వసుధ వెలసిన శ్రీవైజయంతిపురము.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము:— (మార్కండేయునికి)

శా. చండాంశుప్రతిమప్రతీకరుచు లాక్షాచక్రవాళంబునన్
నిండం బర్వఁ బ్రవాళవాటలజటానీకంబు మూలంగ్రియా
పాండిత్యప్రథమానసంయమికదంబం బర్థి సేవింప మా
ర్కండేయుండరుదెంచెఁ దన్మఖదిదృక్షాకౌతుకోల్లాసియై.

వీరమాహేశ్వరము—

సీ. కల్పాంతవార్ధి మోఁకాలి బంటిగా నేయు
శ్రీశ్వరుఁడొంటికాలఁ దిరిగినాఁడు
పటపత్త్రవిధిని నెక్కొటినున్న బాలునే
శాపసాధిపుఁడు ముద్దాడినాఁడు
తనపేర నే తపోధనమౌళి సుస్థిర
స్థితిబురాణంబు సంధించినాఁడు
హరుని మెచ్చించి సంహారకాలుని జరా
న్మాద మే మునిరాజు మాన్పినాఁడు
గనియెవటువంటి సంయమీంద్రుని మహాత్మ
దనయుఁడుగ మృకండుని ధర్మపత్ని
సహజశివభక్తిరతుని విశ్వప్రసిద్ధు
ననఘుకీర్తి మార్కండేయుఁ డనెడువాని.

మృకండునికి - శైలరాజము మృత్యువిజ్ఞుక థానిధానము

సీ. ఆయువర్గలముగా నాశీర్వదింపుచో
నేపుణ్యుఁబురుడింతు రెల్లవారు
జనులకు నేమహాత్ముని పురాణము సర్వ
వర్ణాశ్రమాచారనిర్ణయంబు
నేయుయ్యచేసిన యిరాశ్వరస్తోత్త్రముల్
పఠియించినను మృత్యుభయము వాయు
... ... ...
శివలింగములఁ బ్రతిష్ఠించినెగడె
నట్టిలోకైకమాన్య మహానుభావు
సుతునిగాఁబడసి వెలసిన సుకృతమయుని
ఘనమృకండుమునీంద్రుని గరివిభుండు
గనిమెంవొలుమేన సుకృతపాకము సంజేసి.

అగస్త్యునికి - భీమేశ్వరపురాణము - శ్రీనాథుఁడు.

సీ. ఎవ్వాఁడు వింధ్యాద్రి నిట్టింతు లింకించె
గంభీరకంఠహుంకారగర్జ
ప్రళయప్రపంచాతిరోపనిమగ్నప్రపంచంబు
నెవ్వాఁడు శివునిచే నొగిఁగొనియె
గడసిల్లుధరయొద్ద గడచెన నెవ్వాఁడు
కాఁపుసేఁ గటిలచందమునపంచె
సంభోధు లేడింటి నాపోశనంబె త్రి
కలిగించె నెవ్వాఁడు క్రిమ్మఱంగ
భీమనాథేశ్వరుఁడు గౌరిఁజె ప్రియాడి
దక్షిణాముఖకల్యాణదర్పణమున
వత్సరము వత్సరమున నెవ్వానిఁజూచు
వతఁడు గగనాగ్రకూటశిక్య మరుగుదెంచె

కాశీఖండము:—

సీ ప్రళయప్రపంచాతిరోపనిమగ్నప్రపంచంబు
కడదాఁక నెఱిఁగిన కలశలాని
వాతాపిదైత్యు నిల్వలునితోఁ గూడంగ
జఠరాగ్నివేల్చిన సవనకర్త
కోపించి నహుషుని గుంభీనసంబుగా
హుంకారమిచ్చిన యుగ్రకేళి
వానకాలమునందు వండువట్టిన నీటి
కాలుష్యముం దెలుపు కతకఫలము
పాండురసిత త్రిపుండ్రాంక ఫాలభాగ
భద్ర రుద్రాక్షమాలికా భసితవక్షు
భార్యయును దానునే తెంచు పరమశైవుఁ
గాంచె వింధ్యాచలేంద్రంబు కలశభవుని.

ఋశ్యశృంగునికి - భాస్కరుని రామాయణము - బాలకాండము.

ఉ. అంగన లేగుదెంచి మదమార్దవగాంచి రధీతవేదవే
దాంగుని సర్వసంయమిముఖాబ్జపతంగుని నిర్జితేంద్రియా
సంగుని లిప్తభూతలపదంగుని సద్గుణసంగునిన్ వ్రతా
భంగుని సంతతోదితతపఃకృతభంగుని ఋశ్యశృంగునిన్.

దేవేంద్రునికి - భావన పెమ్మసగారి అనిరుద్ధచరిత్రము

సీ. ఉచ్చైశ్శ్రవంబును మరుమదసుగంధి
హేలపాళీవిలోలాలికలర
వాన్వితమై వాలు నశ్రుస డాలంబు
వాహనంబులుం వీరవైరిభీమ
గాంభులమించు సూరంచులకైదువు
కౌమారారుపరివార మమరగణము
పట్టపుదేవులు పౌలోమి యోగతి
నెల్లభోగములకు నెల్లయగుచు
విలసదమరికరాంభోజవిన్యమాన
చామరానిలసంచారచలితచారు
చికురభారుండై చూడఁగఁ జెలువుమిగిలి
వేయుగన్నుల యింద్రుఁడు విభుఁడు దనరె.

అగ్నిదేవునికి - పురుషార్థసుధానిధి - పిల్లలమఱ్ఱి వీరయ

సీ. భర్గభట్టారకు భార్యాయమాత్రికి
పాణ్మాతురుని కూర్మిజనకుసకును
మేషరాజము నెక్కు మేటిరౌతున కమ
రాధీశు పొరుగు దిశాధిపతికి
హరిణవాహనుని నెయ్యపు సంగడీనికి
సామిధేనిప్రియాస్వాంతునకును
యాయజూకులయిండ్ల నమఁగుజుట్టమునకు
స్వాహాస్వధాప్రాణవల్లభునకు

దండములు పెట్టెదము మోడ్చెదము కరములు
సేవ యొనరించెదము మమ్ముఁగావుప్రోవు
యాగవేదికవిచ్చేయు మారగింపఁ
ప్రథమజన్ములయింటి కల్పద్రుమంబ.

వీరమాహేశ్వరము—

సీ. కలికిచీకటుల మూఁకలు నుగ్గునూచఁగా
మరిది మూఁక త్రాఁగు నెకతనంబు
బొట్టెటిరాయని చౌకయంబు గదలించి
వాహ్యాళిగదలెడి వైభవంబు
క్రతుభాగములుదెచ్చి కైతవ్వగాకుండ
వేల్పుల కందించు పెరవుసొంపు
మూడుమూర్తులుదాల్చి మురువుతోజన్మంపు
వేదిపై గొలువుండు విభ్రమంబు
నీకెఁజెల్లు నొరులు నీతోడిసాటికి
బేరుగ్రుచ్చి యెన్నలేరు జగతి
వశమెవిన్నఁబొగడ స్వాహావధూకుచా
భ్యున్నతప్రకాశ యోహుతాశ.